జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ    గురువారం 10 సెప్టెంబర్ 2026    సంపుటి : 01    సంచిక :238    పేజీలు : 12    వెల : 3/-    PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

# భూముల భద్రతే లక్ష్యం

- వచ్చే మార్చి నాటికి సమస్యలన్నీ పరిష్కరిస్తాం: సీఎం చంద్రబాబు
- గొడ్డలి పార్టీ అధ్యక్షుడి అరాచకాలు..
- తండ్రే భరించలేకపోయారు
- ప్రతీకారం తీర్చుకునేందుకు నిమిషం చాలు... కానీ సహనంతో వ్యవహరిస్తా
- నన్ను ఇబ్బంది పెట్టినట్టే... పవన్ కళ్యాణ్‌నూ వేధించారు
- పి.గన్నవరం సభలో సీఎం చంద్రబాబు



**పి.గన్నవరం**

రాజకీయ కక్షలకు తాను ఎన్నడూ ప్రాధాన్యం ఇవ్వనని... ప్రజల కోసం... రాష్ట్టాభివద్ధి కోసం సహనంతో.. ఓపిగ్గా ఉండడం తనకు అలవాటని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. విలువలతో కూడిన రాజకీయం, పేద ప్రజలకు మెరుగైన జీవితం, తెలుగుజాతి అభివద్ధి కోసం తాను నిరంతరం ఆలోచిస్తానని స్పష్టం చేశారు. మీ భూమి--మీ హక్కు కార్యక్రమంలో భాగంగా బుధవారం కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పండువారిపేటలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. దీంట్లో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి అచ్చెన్నాయుడు కొన్ని కీలకాంశాలను ప్రస్తావించారు. - మిగతా3లో



## భారత్, రష్యా రక్షణ ఒప్పందం

- ఈ సారి ఆ మూడింటిపైనే మెయిన్ ఫోకస్?!
- ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్
- ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ సుఖోయ్-57 సాంకేతిక బదిలీ
- అత్యంత శక్తివంతమైన బ్రహ్మోస్ క్షిపణి అప్‌గ్రేడేషన్
- ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించే మూడు ప్రధాన అంశాలు



## విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదు

- సమాచారం లేని వాదనలను వ్యతిరేకిస్తుంది: సుప్రీంకోర్టు
- ఎన్‌సీఈఆర్‌టీపై కీలక వ్యాఖ్యలు చేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం
- విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదని వెల్లడి
- అయితే వాటిని సరైన వేదిక ద్వారా నిష్పక్షపాతంగా వ్యక్తం చేయాలని సూచన



## స్థానిక ఎన్నికల్లో గట్టిగా నిలబడాలి

- దౌర్జన్యాలతో పాలకులు ఎప్పటికీ రాజ్యం చేయలేరు
- వైయస్‌ఆర్‌సీపీ జెండా ఎగరాలి
- నాయకులు, కార్యకర్తల సమావేశంలో వైసీపీ అధినేత జగన్
- పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు వైయస్ జగన్

**తాడేపల్లి**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్‌ఆర్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడి పోరాడాలని వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వైయస్‌ఆర్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పర్చూరు నియోజకవర్గ పరిస్థితులు, - మిగతా3లో

## ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీకి రూ.1,473 కోట్ల విరాళాలు

- కాంగ్రెస్ కంటే 7 రెట్లు ఎక్కువ
- ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో బీజేపీకి రూ.1,472.8 కోట్ల నిధులు
- కాంగ్రెస్ మొత్తం రూ.207.17 కోట్లు
- ఈసీకి సమర్పించిన ఖర్చుల వివరాల్లో వెల్లడి



## విజయ్ నాయకత్వంలో కొత్త కూటమి

- సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్
- రెండో కూటమి సమన్వయ సమావేశంలో నిర్ణయం
- ఈ పేరే తమ కూటమి సిద్ధాంతాలను, అజెండాను తెలియజేస్తోందన్న తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు



## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రవాణా సౌకర్యాలేంటి?

- అఫిడవిట్ వేయాలని హైకోర్టు ఆదేశం
- అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి రవాణా సదుపాయాలపై న్యాయస్థానం ఆరా
- అన్ని అంశాల గురించి వివరాలు సమర్పించాలని ఆదేశాలు
- సమగ్ర వివరాలు కోరిన హైకోర్టు



**అమరావతి**

విజయనగరం జిల్లా భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి రవాణా సదుపాయాలపై హైకోర్టు స్పందించింది. విశాఖపట్నం నగరం నుంచి ఈ కొత్త విమానాశ్రయానికి ప్రజా రవాణా (కనెక్టివిటీ) సరిగ్గా లేకపోవడం వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన కోర్టు, పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందులో భాగంగా విమానాశ్రయం చేరుకునేందుకు - మిగతా3లో

## ప్రభుత్వ పథకాల అర్హులను ఇట్టే గుర్తించొచ్చు



- ఐఐటీ కాన్పూర్ ఏఐ 'ఫ్యామిలీ స్కోర్'
- ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించేందుకు ఏఐ ఆధారిత వ్యవస్థను అభివృద్ధి చేసిన ఐఐటీ కాన్పూర్
- సమయంతో పాటు డబ్బు ఆదా
- ఏపీ ప్రభుత్వంతో ఐఐటీ కాన్పూర్ సహకార ఒప్పందం

**అమరావతి**

ఇప్పటికే ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న డేటాను ఉపయోగించి, సంక్షేమ పథకాలకు అర్హులయ్యే కుటుంబాలను గుర్తించే ఫ్యామిలీ స్కోర్ అనే ఏఐ ఆధారిత వ్యవస్థను ఐఐటీ కాన్పూర్ అభివృద్ధి చేసింది. దీని ద్వారా ఇంటింటికీ సర్వేల అవసరం లేకుండానే ఓ కుటుంబానికి సంబంధించిన సామాజిక ఆర్థికస్థితిని అంచనా వేయడానికి వీలు కలుగుతుంది. తద్వారా తక్కువ ఖర్చుతో పాటు తక్కువ సమయంలోనే అర్హులైన కుటుంబాలను గుర్తించడం సాధ్యమవుతుంది. అంటే ఏ కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అవసరమో 'ఫ్యామిలీ స్కోర్' ద్వారా తెలుసుకోవచ్చు. ఈ మేరకు ఐఐటీ కాన్పూర్, ఏపీ ప్రభుత్వం మధ్య ఓ సహకార ఒప్పందం జరిగింది. ఇందులో భాగంగా కుటుంబాల సామాజిక ఆర్థికస్థితిని ఏఐ అంచనా వేయగలదా? లేదంటే సాధారణంగా చేపట్టే ఇంటింటి సర్వేలను భర్తీ చేయగలదా? అనే అంశాన్ని ప్రయోగాత్మకంగా తొలి దశలో పరిశీలించారు. ఈ క్రమంలోనే ఇంటింటి సర్వేల కంటే ఐఐటీ కాన్పూర్ అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్ వ్యవస్థ - మిగతా3లో

# చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం

**:-న్యాయం గెలిచింది సత్యం నిలిచింది..**

**టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉల్లిగయ్య**

**కౌతాళం, సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి** మూడేళ్ల క్రితం అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అక్రమ కేసులతో అరెస్టు చేసి 53 రోజుల పాటు నిర్బంధించడం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి కర్నూలు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉల్లిగయ్య అన్నారు. సెప్టెంబర్ 9వ తేదీ కర్నూలు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉల్లిగయ్యతెలుగుజాతి చరిత్రలో ఎన్నటికీ మరచిపోలేని రోజని పేర్కొన్నారు. బుధవారం కొవ్వొత్తులు వెలిగించి, ఆనాటి ఘటనలను గుర్తు చేసుకుంటూ న్యాయం గెలిచింది.. సత్యం నిలిచింది అనే సందేశాన్ని ప్రజలకు అందించారు. రాజకీయ కక్షసాధింపుతో చంద్రబాబు నాయుడిపై పన్నిన కుట్రలు ఆయన రాజకీయ ప్రస్థానాన్ని అడ్డుకోలేకపోయాయని వారు అన్నారు.ఒక ప్రజా నాయకుడిని జైలులో నిర్బంధించగలిగారు కానీ,ప్రజల గుండెల్లో ఆయనకు ఉన్న స్థానాన్ని మాత్రం ఎవరూ నిర్బంధించలేకపోయారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో రాష్ట్రంలోనే కాకుండా దేశ,విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు సైతం తీవ్రంగా స్పందించారని అన్నారు.53 రోజుల పాటు చంద్రబాబు విడుదల కోసం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు, ఎన్ఆర్ఐలు చేసిన పోరాటం, సంఘీభావాన్ని ఎన్నటికీ మరువలేమని తెలిపారు.వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఎన్ని రాజకీయ కక్షలు, కుట్రలు,నిర్బంధాలు ఎదురైనా చంద్రబాబు నాయుడు ప్రజల పక్షాన నిలిచారని అన్నారు.ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం,రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలు ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడిని రాజకీయంగా దెబ్బతీయాలనే ప్రయత్నాలే చివరకు వైసీపీ పతనానికి నాంది పలికాయని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని,ప్రజల తీర్పు ముందు ఎలాంటి కుట్రలు, కక్షసాధింపులు నిలబడవని మరోసారి రుజువైందన్నారు. చింత చచ్చినా పులుపు చావనట్లు ప్రజలు గుణపాఠం చెప్పినా జగన్ బుద్ధి మారడం లేదు అని వారు విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ అనుకూల మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ విషం కక్కుతున్నారని ఆరోపించారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలిస్తున్న చంద్రబాబు నాయుడు,కూటమి ప్రభుత్వంపై కుట్రపూరిత ప్రచారాలు చేస్తున్న వారికి ప్రజలే తగిన సమాధానం చెప్పాలని అన్నారు. రాజకీయాల్లో కక్షసాధింపులకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రజల తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.మూడేళ్ల క్రితం చీకటి రోజు ఉంటే నేడు న్యాయం గెలిచిన రోజని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు.చంద్రబాబు నాయుడి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి,సంక్షేమం, సుపరిపాలన దిశగా నడిపిస్తోందని అన్నారు.గతంలో జరిగిన అన్యాయాలను ప్రజలు మర్చిపోలేదని, అందుకే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర



విజన్--2047 లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధిలో అన్ని వర్గాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నవ్యాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడి సేవలు,పోరాటం, ప్రజల కోసం ఆయన చేసిన కృషి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. సత్యాన్ని, న్యాయాన్ని ఎంతకాలం అణచివేసినా చివరకు న్యాయమే గెలుస్తుందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య మరియు కౌతాళం మండల టిడిపి అధ్యక్షులు సురేష్ నాయుడు,సతీష్ స్పష్టం చేశారు.

# రైతు సమస్యలపై కోన రఘుపతి పోరుబాట

**సాగునీటి కోసం మూడు రోజుల పాదయాత్ర**

**బాపట్ల సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రైతుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు రావాలని బాపట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి డిమాండ్ చేశారు. సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర, పంటల బీమా విషయంలో రైతులకు పూర్తి భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.బాపట్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కోన రఘుపతి మాట్లాడుతూ. వరి సాగుపై ప్రభుత్వం ఒకవైపు ఆంక్షల తరహాలో సూచనలు చేస్తూ, మరోవైపు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం ద్వారా రైతుల్లో అయోమయం నెలకొంటోందన్నారు. పంట చివరి దశలో సాగునీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముందుగానే సాగునీటి ప్రణాళిక రూపొందించి, అవసరమైన సమయంలో నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పంటల బీమా ప్రీమియం భారాన్ని రైతులపై మోపడం



సరికాదని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ జోక్యం బలహీనంగా ఉండటంతో రైతులు తక్కువ ధరలకు ధాన్యం విక్రయించాల్సి వచ్చిందని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.రైతు భరోసా కేంద్రాల పేర్లు మార్చడం కంటే వాటి ద్వారా రైతులకు వాస్తవమైన సేవలు అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు వ్యవసాయ రంగం బలోపేతమైతేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని తెలిపారు. బాపట్ల నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాదయాత్ర చేపడుతున్నట్లు కోన రఘుపతి ప్రకటించారు. గురువారం బాపట్ల మండలంలో, శుక్రవారం కర్లపాలెం మండలంలో, శనివారం పిట్టలవానిపాలెం మండలంలో పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. గురువారం ఉదయం బాపట్ల భావనారాయణస్వామి ఆలయం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు. రైతులు, రైతు కూలీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు గవిని కృష్ణమూర్తి, కాగిత సుధీర్‌బాబు, ఇనగలూరి మాల్యాద్రి, మరుప్రోలు ఏడుకొండలరెడ్డి, ఎల్లావుల ఏడుకొండలు, కొక్కిలిగడ్డ చెంచయ్య, చిన్నపోతుల హరిబాబు, వడ్డె మొక్కల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజం గెలిచింది..న్యాయం గెలిచింది

**-ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

**--53 రోజుల జైలు కష్టాలను అధిగమించి..**

**స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా చంద్రబాబు పాలన**

**--ప్రత్తిపాడులో కొవ్వొత్తులు వెలిగించి**

**ఎమ్మెల్యే సత్యప్రభ సంఘీభావం**

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**టీడీపీ అధినేత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అక్రమ కేసులో అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో ఉంచిన ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్తిపాడులో 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో 53 కొవ్వొత్తులు వెలిగించి కార్యక్రమాన్ని నిర్వహించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుతో చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో పెట్టారని చంద్రబాబును ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ఆయన ధైర్యంగా న్యాయపోరాటం కొనసాగించారని పేర్కొన్నారు. చివరకు నిజం గెలిచిందని,న్యాయమే నిలిచిందని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో టీడీపీ శ్రేణులు ఎదుర్కొన్న కష్టాలను ప్రజలు మరిచిపోలేదని,ఆ సమయంలో ప్రజలు చంద్రబాబుకు అండగా నిలిచారని అన్నారు.వైసీపీ పాలనలో జరిగిన కక్ష సాధింపు రాజకీయాలకు ప్రజలు ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పారని పేర్కొన్నారు.గత ఎన్నికల్లో వైసీపీని కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం చేయడం ద్వారా ప్రజలు తమ తీర్పును స్పష్టంగా ఇచ్చారని అన్నారు.ప్రజల తీర్పుతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధిపై




ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా చంద్రబాబు పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం,మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.అక్రమ కేసులు, రాజకీయ వేధింపులతో చంద్రబాబు రాజకీయ ప్రస్థానాన్ని అడ్డుకోవడం ఎవరి వల్లా కాలేదని అన్నారు.53 రోజుల జైలు జీవితం తర్వాత ప్రజల అండతో మరింత బలంగా తిరిగి వచ్చిన చంద్రబాబు,ఇప్పుడు రాష్ట్ర భవిష్యత్తు కోసం పనిచేస్తున్నారని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పష్టం చేశారు. కొవ్వొత్తులు వెలిగించడం ద్వారా చీకటిపై వెలుగు,అసత్యంపై నిజం,అన్యాయంపై న్యాయం సాధించిన విజయానికి ప్రతీకగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,టీడీపీ నాయకులు అమరాది వెంకటరావు,మంతెన వెంకటరమణ,యర్రాబత్తుల గోవిందు నాయుడు,మిరియాల శ్రీను,జువ్విన తిరుపతిరావు,బొల్లు కొండబాబు,వెలుగుల నాని, సుంకర సోమరాజు,కొప్పన నాని, సత్యంశెట్టి సీతబాబు,బొల్లు చిన్నా,బొండాడ నారాయుడు పుణ్యమంతుల శ్రీను,పోలిశెట్టి శ్రీనివాస్,మదినే దొరబాబు,పత్రి రమణ,పల్లా గోపి, దాకారపు కృష్ణ,చీకట్ల నాని,ముప్పనబోయిన ఏసుబాబు,రావూరి తాతాజీ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తహసీల్దార్లకు శిక్షణ

**గుంటూరు సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడంతో పాటు రెవెన్యూ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల తహసీల్దార్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు జిల్లా శిక్షణ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మూడు జిల్లాలకు చెందిన రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో అందే అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టడం, సంబంధిత రికార్డులను పరిశీలించి అర్హత మేరకు నిర్ణయం తీసుకోవడం వంటి అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. అర్జీదారులకు తప్పనిసరిగా రసీదు అందజేసి, సమస్య పరిష్కార ప్రక్రియలో పారదర్శకత పాటించాలని సూచించారు.ప్రజల సమస్యలను వారి సమక్షంలోనే పరిశీలించి పరిష్కరించే విధంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణపై కూడా శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా భూ వివాదాలు, డి-పట్టాల మంజూరు, చుక్కల భూముల సమస్యలు, మీ-సేవ ద్వారా వచ్చే దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా నిర్ణీత గడువులో చర్యలు తీసుకోవడంపై దిశానిర్దేశం చేశారు.బాపట్ల తహసీల్దార్




సలీమా, చీరాల తహసీల్దార్ గోపికృష్ణతో పాటు వేమూరు, గుంటూరు, పల్నాడు ప్రాంతాలకు చెందిన తహసీల్దార్లు శిక్షణలో పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతోమానవహారం



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 9.** పాలకొల్లులో మంత్రివర్యుల కార్యాలయం వద్ద నాడు చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు గుర్తుగా, నిజం గెలిచింది పేరుతో బుధవారం మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో మానవహారం జరిపారు. 53 కొవ్వొత్తులు పట్టుకుని చంద్రబాబుకు సంఘీభావం తెలుపుతూ కూటమి నాయకులు.నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు ను 53 రోజులు అక్రమ నిర్బందం చేసినందుకు గుర్తుగా ఈరోజు బ్లాక్ డే గా పాటిస్తున్నామన్నారు.ఎటువంటి తప్పుచేయని చంద్రబాబుపై తప్పుడు ఆరోపణలు చేసి నాటి రాక్షస, కిరాతక , నియంతృత్వ గొడ్డలి పార్టీ ప్రభుత్వం రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్భందించినదన్నారు.ఏపీ కే కాదు, యావత్ తెలుగుజాతి కి బ్రాండ్ అంబాసిడర్ అయిన చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించి, జగన్ తన గొయ్యి తానే తవ్వుకున్నాడని మంత్రి రామానాయుడు అన్నారు గొడ్డలి పార్టీ ఐదేళ్ల దుష్పరిపాలనకు చంద్రబాబు నాయుడి అరెస్ట్ తో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చరమగీతం పాడారన్నారు. యావత్ తెలుగు జాతి మొత్తం చంద్రబాబుకు అండగా నిలబడి, గొడ్డలి పార్టీకి సమాధి కట్టింది. అక్రమ నిర్భందంలో 53 రోజులు జైల్లో ఉన్నా నాయకుడుచంద్రబాబు. కార్యకర్తలకు, నాయకులకు మనో ధైర్యం నింపారన్నారు. చంద్రబాబు ఏ తప్పు చేయలేదు అంటూ న్యాయస్థానాలే తీర్పునిచ్చాయని చంద్రబాబు పై ఎన్ని కుట్రలు చేసినా, చివరికి గెలిచింది నిజమే, ప్రజల తీర్పే గెలిచిందని నాలుగు దశాబ్దాల చరిత్ర ఉన్న టిడిపిని చంద్రబాబు అరెస్టుతో అణగదొక్కాలని జగన్ చేసిన ప్రయత్నం, తన పతనానికి నాంది పలికిందని మంత్రి పేర్కొన్నారు. నాడు చంద్రబాబుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు యావత్ తెలుగుజాతి మొత్తం అండగా నిలిచిందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి మరో సారి కృతజ్ఞతలు చెపుతున్నామన్నారు కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమం దిశగా చంద్రబాబు ముందుకు తీసుకు వెళ్తున్నారని మంత్రి నిమ్మల తెలిపారు.

## ప్రజాస్వామ్య చరిత్రలో సెప్టెంబర్ 9 చీకటి రోజు

**- నిజం గెలిచింది.. న్యాయం నిలిచింది**

**- చంద్రబాబు అక్రమ అరెస్ట్ ప్రజల మనోభావాలను దెబ్బతీసింది**

**- చంద్రబాబు అక్రమ అరెస్ట్ తో టీడీపీ మరింత బలపడింది**

**- టిడిపి నియోజకవర్గ ఇంచార్జి లంక శ్యామల రావు**

**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :**2023 సెప్టెంబర్ 9 న నారా చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్ట్ చేసిన ఘటనకు నేటితో మూడేళ్లు పూర్తయ్యాయని ,ఇది ప్రజాస్వామ్య ,రాజకీయ చరిత్రలోనే అత్యంత చీకటి రోజు అని టీడీపీ ఎచ్చెర్ల నియోజకవర్గం ఇంచార్జి లంక శ్యామల రావు అన్నారు. పార్టీ పిలుపు మేరకు నాటి ఘటనకు నిరసనగా




రణస్థలం మండల కేంద్రంలో నిజం గెలిచింది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుతోనే స్కిల్ డెవలప్మెంట్ వ్యవహారంలో చంద్రబాబు పై కేసులు నమోదు చేసి అరాచకానికి పాల్పడ్డారన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేసి 53 రోజుల పాటు జైలులో ఉంచి మానసికంగా శారీరకంగా వేధించడం బాధాకరమన్నారు. చంద్రబాయ అరెస్ట్ తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బతీసింది అని , ప్రజలంతా ఏకమై చంద్రబాబు నాయుడిని గెలిపించి,వైసిపి అరాచకత్వానికి చరమగీతం పాడారన్నారు. జగన్మోహన్ రెడ్డి తన అసమర్థ పాలనతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత తో పాటు చంద్రబాబు నాయుడికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు చేపట్టారన్నారు. జగన్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతూ 2024 ఎన్నికల్లో కూటమిని గెలిపించి తెలుగు ప్రజలు ప్రజాస్వామ్యానికి అండగా నిలిచారన్నారు. ప్రజలు వైకాపాకు కేవలం 11 సీట్లు పరిమితం చేసిన జగన్మోహన్ రెడ్డితో పాటు ఆ పార్టీ నేతల్లో ఎటువంటి మార్పు రాలేదన్నారు. వైసిపి ఎన్ని కుట్రలు పన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండేళ్లలోనే రాష్ట్రం సర్వంతోముఖాభివృద్ధి సాధించిందన్నారు. విజన్ ఉన్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో ఆంధ్ర రాష్ట్రాన్ని చూస్తే అర్థమవుతుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్ర పునర్నిర్మాణానికి , సమగ్ర ప్రగతికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ఉమ్మడి సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పింఛన్లు......



**చాగలమర్రి , సెప్టెంబర్ 09( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందేలా ఆన్లైన్ లో నమోదు చేయాలని నంద్యాల డివిజనల్ అభివృద్ధి అధికారి శివారెడ్డి సిబ్బందికి సూచించారు.బుధవారం మండలంలోని నేలంపాడు, మద్దూరు స్వర్ణ గ్రామ సచివాయలను తనిఖీ చేసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కొత్త పింఛన్ల ధరకాస్తులు ఆన్లైన్ సమస్యలను కూడా ఏమైనా ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తీసుకున్నారు.ఈ నెల 16వ తేదీ వరకు కొత్త పింఛన్ల దరఖాస్తులను స్వీకరిస్థామన్నారు. సెలవు రోజున కూడా పింఛన్ల దరఖాస్తులను స్వీకరించబడుతుందన్నారు.కొత్త పింఛన్ల దరఖాస్తు సమయంలో సచివాలయ పరిధిలో విద్యుత్ సమస్యలు లేకుండా అధికారులతో చర్చించడం జరిగిందన్నారు.ఆయన వెంట ఎంపిడిఓ తాహిర్ హుస్సేన్ ఎస్ జి ఎస్ డబ్ల్యూ డిప్యూటీ ఎంపిడిఓ తారకేశ్వరి ఉన్నారు

# నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

-సిపిఐ డిమాండ్

**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)** అధిక ధరలకు హద్దే లేదు పాలక ప్రభుత్వాలకు సిగ్గే లేదు అన్న రీతిలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు బద్వేల్ పట్టణంలో సిపిఐ పార్టీ కార్యాలయం జెవీ భవనం నందు కామ్రేడ్ ఇమ్మానియేల్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ..పెరుగుతున్న నిత్యవసర ధరలను తగ్గించాలని, ప్రజలపై భారం పడుతున్న కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కళ్ళుండి చూడలేని గుడ్డివాడిగా, చెవులు ఉండి వినలేని చెవిటి వాడిగా, పాలక ప్రభుత్వాల తీరు ఉన్నదని ఆయన అన్నారు. రాష్ట్రంలో దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్నటువంటి నిత్యావసర సరుకుల, బియ్యం,పప్పు ఉప్పు,నూనె, చక్కెర, ధరలను తగ్గించి బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలని, పెట్రోల్, గ్యాస్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, యూరియా, పాస్పెట్ రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని, కౌలు రైతులకు ఎకరాకు నాలుగు మూటలు ఇస్తాము, అని ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటూ, ఒకచోట పేపర్ రాయడం, మరొకచోట ఎరువులు పురుగుల మందులు ఇవ్వడం, వత్తు బోర్డు, ఇనాము, మాన్యం భూములు ఆన్లైన్లో ఉండకపోవడం ఆ పొలంలో పంట వేయాలంటే ఎరువుల పురుగులు మందుల కోసం రైతులు పడుతున్న బాధలు చెప్పుకోను తరం కాదు ఈ విధంగా రైతుల ఇబ్బంది పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం రెండు సంవత్సరాల పరిపాలన బాగా జరిగిందని సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని వారన్నారు ఇప్పటికైనా రైతులకు పాస్ పుస్తకాలతో సంబంధం లేకుండా పాత పద్ధతి వలె ఇవ్వాలని వారు తెలిపారు. ఈ విధంగా రైతులను ఇబ్బంది పెడితే రేపు జరిగే స్థానిక సంస్థల్లో మీకు, మీ కూటమి పార్టీకి పంగనామాలు పెట్టక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్,పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యదర్శి మస్తాన్, సహాయ కార్యదర్శి పివి రమణ,జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, నరసింహ ఏరియా కార్యవర్గ సభ్యులు రవి, సఫా, చెన్నయ్య, నాగరాజు, షాహిదా, విజయమ్మ, తిరుమల, సునీల్, ప్రసాద్, శేషారెడ్డి, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మూడేళ్లు.....
## తెదేప రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్

:-నిజాయితీకి సంకెళ్లు... నిరంకుశత్వానికి నిదర్శనం....

తెలుగుజాతికి చీకటి రోజు....,

వైఖపా అరాచక పాలన అంతానికి నాంది... వల్లూరు గ్రామంలో నిజం గెలిచింది కార్యక్రమం....

:-కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించిన అడివప్ప గౌడ్....

**కౌతాళం, సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మూడేళ్లు అని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును 53 రోజుల పాటు జైల్లో పెట్టడంతో తెలుగు జాతికి ఒక చీకటి రోజు అని అన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు జీర్ణించలేక జగన్ కు కేవలం 11 స్థానాల కే పరిమితం చేశారని తెలిపారు. ఎప్పటికైనా కానీ నిజమే గెలుస్తుందని అన్నారు. 2024 ఎన్నికల్లో వైకాపా చేసిన అరాచకాలకు ప్రజలు సరైన తీర్పును ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా 53 రోజులు జైల్లో పెట్టినందుకు 53 కొవ్వొత్తులతో నిరసన తెలిపామని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు తమ్ముళ్లు నరసన్న, మూకన్న, మారేశా, ఆది బసవ రాజు గౌడ, మేటి బసవరాజు గౌడ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ప్రజా తీర్పుతో నిజం గెలిచింది

- ప్రజాస్వామ్య విలువలు మరోసారి నిలిచాయి
- ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస ప్రజాజ్యోతి న్యూస్ :**వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు మూడేళ్లు పూర్తైన సందర్భంగా పార్టీ పిలుపుమేరకు 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని ఆముదాల వలస నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మన్ కూన రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని... చంద్రబాబు నాయుడి అరెస్టు సమయంలో చోటుచేసుకున్న పరిణామాలను గుర్తుచేసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ప్రజా తీర్పుతో నిజం గెలిచిందని, ప్రజాస్వామ్య విలువలు మరోసారి నిలిచాయని అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే సెప్టెంబర్ 9 వ తేదీ అత్యంత చీకటి రోజని ,దేశ ప్రజాస్వామ్య ,రాజకీయ చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపోయిందని అన్నారు. నాలుగున్నర దశాబ్దాలకు పైగా చంద్రబాబు నాయుడు తన రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు నీతి ,నిజాయితీతో కూడిన పారదర్శక పాలన అందించారన్నారు. అటువంటి నేతపై నాడు తప్పుడు కేసు బనాయించి అన్యాయంగా వేధించడం బాధాకరమని నాటితో వైసీపీ అరాచకత్వానికి పతనం ప్రారంభమైందన్నారు. ప్రజలంతా ఏకతాటిపై నిల్చుని గొడ్డలి పార్టీకి చరమగీతం పాడారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో 16 వేలకు పైగా పోస్టులతో డీఎస్సీ ప్రకటిస్తే దానిని అడ్డుకునేందుకు వైకాపా నేతలు 300 లకు పైగా కేసులు వేసి విఫలయత్నం చెందారన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసి అర్హులకు ఉద్యోగాలను కల్పించిందన్నారు. అధికారం చేపట్టిన అనంతరం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని ఒక్కొకటిగా నెరవేరుస్తూ ప్రజల మన్నలను పొందుతున్నామన్నారు.రాష్ట్ర అభివృద్ధి ,సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు



# చాగలమర్రిలో పోలీస్ స్టేషన్ ఆవరణంలో వినాయకచవితి పీస్ కమిటీ సమావేశం







**చాగలమర్రి , సెప్టెంబర్ 09 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండలంలోని ఆయా గ్రామాలలో వినాయక చవితి వేడుకలను అధికారులు సూచించిన నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆళ్ళగడ్డ సిఐ బివి రమణ తెలిపారు.బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలో అధికారులు పీస్ కమిటీ సమావేశం స్థానిక ఎస్ఐ రాజారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ రాజారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను 3 రోజులు మాత్రమే జరుపుకోవాలన్నారు. రాత్రి సమయంలో మండపం దగ్గర మైకులను 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలన్నారు. వినాయక మండపాలలో రాత్రి సమయంలో ముగ్గురు వ్యక్తులు కాపలాగా ఉండాలన్నారు. నిమజ్జనం సమయంలో డిజె లకు అనుమతులు లేదన్నారు. నిమజ్జనం సాయంత్రం 6:00 గంటలలు పూర్తి చేయాలన్నారు. మండపాలలో వీలైనంతవరకు చిన్నపాటి మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ తెలిపారు. విద్యుత్ ఏఈ రమణయ్య మాట్లాడుతూ మంటపాల దగ్గర విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసుకున్నందుకు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నాణ్యమైన విద్యుత్ తీగలను ఉపయోగించాలన్నారు. డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ వేడుకల సందర్భంగా మండపాలలో అగ్ని ప్రమాదం జరగకుండా వినాయక మంటపాల కమిటీ సభ్యులు మండపాల చుట్టూ రేకులతో సౌకర్యవంతంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే డ్రమ్ములతో నీటిని, ఇసుక బకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎంపీడీవో తాహిర్ హుస్సేన్ మాట్లాడుతూ మండపాల దగ్గర ప్లాస్టిక్ కవర్లను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డ్రమ్ములలో వేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. శ్రద్ధలతో పూజలు జరుపుకోవాలన్నారు. మరి ముఖ్యంగా వినాయకుని నిమజ్జనంలో వాహనాలపై ఊరేగింపుగా వెళ్లేటప్పుడు జాగ్రత్తలు వహించాలని సూచించారు. వినాయకచవితి కమిటీ సభ్యుడు జయదేవరెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలలో ప్రతి ఒక్కరూ అధికారుల సూచనలను పాటించి వేడుకలు విజయవంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ సబియ బేగం పార్లమెంట్ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు ప్రభుత్వ ఖాజి యూనస్ ఆయా గ్రామాల వినాయక చవితి కమిటీ సభ్యులు, పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు రోజును బ్లాక్ డేగా పాటించిన టీడీపీ శ్రేణులు



**డోన్:సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)** టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ కేసులో అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించిన రోజును బ్లాక్ డేగా పాటిస్తూ డోన్ నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచర్ల మండలాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్, శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య మాట్లాడుతూ, అప్పటి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపుతో చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు నమోదు చేసి ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి ప్రజల గొంతును నొక్కాలని ప్రయత్నించినప్పటికీ, చివరకు సత్యం, న్యాయమే విజయం సాధించాయని పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసిన రోజు రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా నిలిచిపోయిందని నాయకులు అన్నారు. ప్రజల ఆశీస్సులు, న్యాయ వ్యవస్థపై విశ్వాసంతో చంద్రబాబు నాయుడు మరింత బలంగా ప్రజల ముందుకు వచ్చారని తెలిపారు.కొవ్వొత్తులు వెలిగించి నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణకు, సత్యం, న్యాయానికి తమ మద్దతును తెలియజేస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి బుగ్గన ప్రసన్న లక్ష్మి మాజీ ఎంపిటిసి జాకిరుల్లా బేగ్ , భీమారెడ్డి మేకల నాగరాజు రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరులో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం



**దువ్వూరు,సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలోని 19వ బూతు నందు బుధవారం పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.ఈ కోనేటి హరినాధ్, కార్యక్రమంలో గౌస్ బాష, బందె ఖాన్, హుస్సేన్ పీర్,ఖాదర్ బాష పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు.....



**చాగలమర్రి , సెప్టెంబర్ 09( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి పట్టణములో బాలుర బాలికల ఉన్నత పాఠశాలలు అలాగే మండలంలోని పెద్దబోధనం మద్దూరు , ముత్యాలపాడు ఎస్ పి జి ఎయిడెడ్ పాఠశాలలను సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలైజన్ అధికారి డెన్ని జాన్సన్ లు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం సరఫరా చేసే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను యం.ఈ ఓ న్యామతుల్లతో కలిసి బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ముత్యాలపాడు ఎస్ పీజీ ఎయిడెడ్ పాఠశాలలో స్టాక్ రిజిస్టర్ సరిగ్గా నిర్వహించడం లేదని ఉండవలసిన స్టాక్ కంటే అదనంగా ఉండడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.అదనపు స్టాక్ ను యంఆర్సి కి అందజేయవలసిందిగా వారు ఆదేశించారు.కార్యక్రమంలో సీఆర్పీ నారాయణ ఆయా పాఠశాలల హెచ్ ఎం లు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ.......



**చాగలమర్రి , సెప్టెంబర్ 09( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండలంలోని చింతలచెరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో లు శేష శేయనరెడ్డి న్యామతుల్లా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు.అలాగే మధ్యాహ్న భోజన పథకానికి తనిఖీ చేసి మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎమ్ హరిబాబు ఉపాధ్యాయులు పాల్గొనారు.

# బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశానికి కదం తొక్కిన వైఎస్సార్సీపీ శ్రేణులు?







**బనగానపల్లె:సెప్టెంబర్=09 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం జి యస్ యస్ ఫంక్షన్ హాల్ నందు బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్సీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ను నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్న నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి నియోజకవర్గ పరిశీలకులు భూమా కిషోర్ కుమార్ రెడ్డి ,నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి ,గుండం సూర్యప్రకాశ్ రెడ్డి ,కాటసాని తిరుపాల్ రెడ్డి ,మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఎర్రబోతుల ఉదయ్ భాస్కర్ రెడ్డి నియోజకవర్గ

నాయకులు,కార్యకర్తలు నియోజకవర్గంలో సమష్టిగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ కేతనం ఎగురవేద్దాం.... నియోజకవర్గంలో మెజారిటీ స్థానాలు గెలిపించు కొందాం గ్రామ పంచాయతీ లలో పనులు చేయకుండానే బిల్లులు స్వాహా చేసిన ఘనత కూటమి నాయకులది తెలుగు దేశం పార్టీ నాయకులు కలలు కంటున్నారు... స్థానిక సంస్థల్లో తమకు ఎదురు ఉండదు అని కూటమి నాయకుల కలలు కలలు గానే మిగిలిపోతాయి 2024 ఇచ్చిన హామీలు ఏ ఒక్కటైనా సంపూర్ణంగా అమలు చేశారా నియోజకవర్గంలో టిడీపీ నాయకులు దేవాలయ భూముల్లో సైతం అక్రమ మైనింగ్ చేస్తు కోట్లు సంపాదిస్తున్నారు శ్రీశైలం రిజర్వాయర్ లో 870 అడుగులు ఉన్నప్పటికీ రాయల సీమ ప్రాంతానికి సాగు నీరు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వంలో త్రాగునీటి కి కూడా పోరాటాలు చేయాల్సిన దుస్థితి వైఎస్సార్సీపీ పోరాట ఫలమే నేడు త్రాగునీరు విడుదల చేసిన కూటమి ప్రభుత్వం ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి పలికి అభివృద్ధికి బాటలు వేశాం కాటసాని కుటుంబానికి భయం అంటే ఏమిటో తెలియదు

# సురక్షిత మాతృత్వమే లక్ష్యం..గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**గౌరీదేవిపేట పీహెచ్‌సీలో ఘనంగా పీఎంఎస్ఎంఏ డే**

**నందిగామలో సంచార వైద్య శిబిరం**

**ఎటపాక, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** గర్భిణీలకు మెరుగైన వైద్యం, సురక్షిత ప్రసవం అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్' (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమాన్ని బుధవారం గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు నందిగామ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైద్యాధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ దినకర్ నేతృత్వంలో గర్భిణీలకు సమగ్ర వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా గర్భిణీలకు రక్తపోటు (బీపీ), బరువు, ఎత్తు కొలవడంతో పాటు రక్తహీనత (హీమోగ్లోబిన్), రక్తంలో చక్కెర స్థాయిలు, రక్త వర్గ నిర్ధారణ, హెచ్ఐవీ, హెచ్‌బీఎస్ఏజీ వంటి పలు కీలక రక్త పరీక్షలు పూర్తి చేశారు. తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న వారికి నిబంధనల మేరకు ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు ఇవ్వడంతో పాటు, అవసరమైన పోషక ఔషధాలను ఉచితంగా పంపిణీ చేశారు. గర్భధారణ సమయంలో ఆకుకూరలు, పండ్లు, ఐరన్ సమృద్ధిగా ఉండే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యులు వివరించారు. వైద్య పరీక్షల్లో అధిక ముప్పు (హై-రిస్క్) ఉన్న గర్భిణీలను గుర్తించి, మెరుగైన చికిత్స కోసం వారిని ఏరియా ఆసుపత్రులకు తరలించటం, అత్యవసర ప్రసవ సమయాల్లో రక్తం అవసరమైతే వెంటనే అందించేలా కుటుంబ సభ్యులు ముందుగానే రక్తదాతలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వైద్యుల సూచనల మేరకు ఖచ్చితమైన వ్యవధిలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవాలని, ఎలాంటి చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి రావాలని స్పష్టం చేశారు. ప్రతి నెలా 9వ తేదీన ప్రభుత్వం ఈ పీఎంఎస్ఎంఏ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తుందని తెలిపారు. నందిగామ గ్రామంలో మొబైల్ మెడికల్ యూనిట్ డాక్టర్ శ్రీదేవి నేతృత్వంలో సంచార వైద్య సేవలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆరోగ్య సిబ్బంది బృందం గ్రామీణులకు బీపీ, షుగర్ తదితర సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామ పరిధిలోని గర్భిణీలను ప్రత్యేకంగా పరిశీలించి వైద్య సలహాలు అందించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది

# జర్నలిస్టుల అరెస్టు అక్రమం, అన్యాయం... మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా తీవ్ర ఆగ్రహం

**నంద్యాల:సెప్టెంబర్:09 ప్రజాజ్యోతి** ఐ టీవీ న్యూస్ జర్నలిస్టులు నాగచంద్రుడు, సురేష్‌లను అర్ధరాత్రి వేళ అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడాన్ని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా తీవ్రంగా ఖండించారు. బాధిత జర్నలిస్టుల కుటుంబాలను పరామర్శించి, వైఎస్సార్‌సీపీ తరఫున పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నేతల అప్రజాస్వామిక చర్యలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు:**

రాజకీయ ఒత్తిళ్లతో అర్ధరాత్రి దాడులు... ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభమైన జర్నలిస్ట్లపై రాజకీయ నాయకుల ఒత్తిడితో పోలీసులు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇళ్ల తలుపులు బద్దలు కొట్టే విధంగా భయాందోళనలు సృష్టించి అరెస్టు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అరెస్టు చేయడానికి జర్నలిస్టులేమైనా ఉగ్రవాదులా?, దేశద్రోహులా? అని ప్రశ్నించారు.మంత్రి ఫరూక్ తనయులపై ఐ టీవీలో వచ్చిన 'లోగుట్టు' కథనంలో ఉన్న విషయాలు నిజాలు కావా? అని ప్రశ్నించారు. అధికారిక సమావేశాల్లో మంత్రి కుమారులు పాల్గొంటున్నారనడానికి ఆధారాలు ఉన్నాయని, ప్రజాప్రతినిధులపై వార్తలు రాయడం జర్నలిస్టుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలే తప్ప, కిడ్నాప్ చేసినట్లు ఎత్తుకెళ్లడం సరికాదన్నారు.ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న కూటమి ప్రభుత్వం.. కూటమి పాలనలో ప్రశ్నించే ప్రతి ఒక్క గొంతును నొక్కి పెట్టడం సరికాదన్నారు విమర్శించారు. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను, విలేకరులను వరుసగా వేధిస్తున్నారని.. ఆళ్లగడ్డలో రమణ, నంద్యాలలో జాకీర్ వంటి జర్నలిస్టులపై గతంలో జరిగిన దాడులను ఈ సందర్భంగా గుర్తుచేశారు. పోలీసులు స్వతంత్రంగా వ్యవహరించకుండా ప్రభుత్వ తొత్తులుగా మారి పావులుగా ఉపయోగపడటం సిగ్గుచేటన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో చూపని దూకుడును, జర్నలిస్టులను వేధించడంలో చూపడం దారుణమని పోలీసు వ్యవస్థ తమ స్వతంత్రతను కోల్పోవడం శోచనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టులపై వేధింపులు ఆపి, వెంటనే వారిపై మోపిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలోనే ప్రజలే ఈ అరాచక పాలనకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.




## ఆలమూరు శ్రీ జనార్ధన స్వామివారి ఆలయంలో నేడు గురువారం హుండీ ఆదాయం లెక్కింపు.

**ఆలమూరు సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి):** ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామివారి ఆలయంలో ఈరోజు గురువారం ఉదయం 10 గంటలకు హుండీ తెరిచి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించ నున్నట్లు ఈవో నరేంద్ర కుమార్, పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి తనిఖీదారుగా దేవాదాయ శాఖ అధికారి రాపాక బాలాజీ వరప్రసాదరావు వస్తారని తెలిపారు. ఈరోజు గురువారం ఉదయం 10:00 గంటలకల్లా భక్తులు ఆలయానికి తరలివచ్చి హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు పిలుపునిచ్చారు.ద



## గర్భిణి స్త్రీలకు ఉచిత పౌష్టికాహారం అందించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె:సెప్టెంబర్=09 ప్రజాజ్యోతి** బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి గారి ఆదేశాల మేరకు 100 మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టికాహారం అందజేశారు. ప్రతి నెల 9వ తేదీన సొంత నిధులతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా తల్లుల ఆరోగ్యం, బిడ్డ ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం అందించడం లక్ష్యమని ఆమె తెలిపారు. రక్తహీనత, పోషకాహార లోపం వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి గర్భధారణ సమయంలో సరైన ఆహారం తీసుకోవాలంటూ గర్భిణీలకు సూచనలు ఇచ్చారు.

## విమలక్క ప్రస్తానం కరపత్రాన్ని విడుదల చేసిన ప్రజా సంఘాలు



**కోవెలకుంట్ల:సెప్టెంబర్=09 ప్రజాజ్యోతి** బుధవారం నాడు కోవెలకుంట్ల గాంధీ సెంటర్లోని కామ్రేడ్ జీవి కొండారెడ్డి గ్రంథాలయంలో ఈనెల 25 26 27 తేదీలలో హైదరాబాదు బాగ్లిగంపల్లి లో ఉన్న ఆర్టీసీ కళ్యాణ మండపంలో...".అరుణోదయలో 52 ఏళ్ల విమలక్క ప్రస్థానం"... అనే కరపత్రాన్ని విడుదల చేయడం జరిగినది..ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల అరుణోదయ జిల్లా కార్యదర్శి అప్పపోగుల చిన్న వెంకట సుబ్బయ్య,,మరియు రీల్స్ కళా కారుడు,, ఎమ్మార్పీఎస్ నాయకుడు అయిన గుల్లదుర్తి రాజు,, అలాగే ఏఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు కరీం భాషా,, ఎఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షుడు బాలయ్య,,తాలూకా యువ సమాఖ్య అధ్యక్షుడు సుబ్బారెడ్డి,,డబ్బు కళాకారులు ఎల్లుగాళ్ల రాముడు,,చిన్న ఓబయ్య,, ,, కొండయ్య,, తదితరులు పాల్గొన్నారు

## 913 ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం



**నంద్యాల:సెప్టెంబర్ =09 ప్రజాజ్యోతి** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 913 ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వెల్లడించారు. జీరో వేకెన్సీ విధానంలో భాగంగా గత రెండేళ్లలో 1294 ఆశా పోస్టులను భర్తీ చేశామని, తాజాగా 673 గ్రామీణ, 64 గిరిజన, 176 పట్టణ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఛైర్మన్గా 'డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీ' ద్వారా ఈ నియామకాలు చేపడతామన్నారు. పదో తరగతి కనీస విద్యార్హత, 25 నుంచి 45 ఏళ్ల మధ్య వయసున్న స్థానిక మహిళలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. నిబంధనల మేరకు ఈ నెల 30వ తేదీ నాటికి నియామకాల జాబితాను పంపించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించి నట్లు తెలిపారు. ఒక్కో ఆశా కార్యకర్తకు నెలకు రూ.10 వేల వేతనాన్ని ప్రభుత్వం ఇస్తుందని వెల్లడించారు.

**భర్తీ చేయనున్న పోస్టులు ఇవే..**

అనకాపల్లిలో - 77.

కర్నూలు- 65. తూర్పు గోదావరి - 44. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో 43. పశ్చిమగోదావరి- 42. అన్నమయ్యలో - 41. ప్రకాశం, వైఎస్సార్ కడప జిల్లాల్లో - 38. కృష్ణా-37. విశాఖపట్నంలో - 33. చిత్తూరు, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో - 32. పల్నాడు, విజయనగరం జిల్లాల్లో - 31. కాకినాడ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో - 29.ఏలూరులో - 27. అనంతపురం-26. మార్కాపురం-25. శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం జిల్లాల్లో 22. గుంటూరు, నంద్యాల, పోలవరం, తిరుపతి జిల్లాల్లో 21. ఎన్టీఆర్ జిల్లా-15.బాపట్లలో - 7 చొప్పున ఖాళీలు భర్తీ చేస్తారు.

## ఏగులమ్మ ఆలయ షెడ్డు నిర్మాణానికి కంబాల

### రూ. లక్ష విరాళం





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) సెప్టెంబర్ 09:** తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం నియోజక వర్గం, కోరుకొండ మండలం నర్సాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఏగులమ్మ అమ్మవారి అలయం వద్ద షెడ్డు నిర్మాణానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజక వర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారు మంగళ వారం రాత్రి రూ. లక్ష విరాళం చెక్ ను కమిటీ సభ్యులకు అందజేశారు.. గతంలో ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణం చేపట్టాలని ఆలయం కమిటీ సభ్యులు గ్రామస్తులు, కంబాల శ్రీనివాసరావు గారిని కోరారు. దీనిలో భాగంగా మొదటి విడతగా లక్ష రూపాయలు చెక్ ను గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలకు అందజేశారు ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన కంబాల శ్రీనివాసరావు గారికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**-దలే చిట్టిబాబు**

**--ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో ప్రత్తిపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని జిల్లా వైఎస్సార్‌సీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, పెద శంకర్లపూడి గ్రామానికి చెందిన దలే చిట్టిబాబు డిమాండ్ చేశారు.మండలంలో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో సాగుకు నీటి కొరత ఏర్పడిందని,రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.మరోవైపు జిల్లా కలెక్టర్ కూడా సుబ్బారెడ్డి సాగర్ నీటిని సాగు అవసరాలకు వినియోగించకూడదని ఆదేశాలు జారీ చేసిన పరిస్థితి ఉందన్నారు.దీంతో సాగు నీటిపై ఆధారపడిన రైతుల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి ప్రత్తిపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు.రైతులకు పంట నష్టపరిహారంతో పాటు ప్రత్యామ్నాయ సాగునీటి వసతి కల్పించి ఆదుకోవాలని దలే చిట్టిబాబు డిమాండ్ చేశారు.

## సూర్య దేవాలయం నిర్మాణానికి కంబాల

### రూ. లక్ష విరాళం





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) సెప్టెంబరు 09:** తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం-రాజమండ్రి మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న సూర్య భగవాన్ దేవాలయ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారు రూ.లక్ష రూపాయలు చెక్ ని సూర్యాపీఠం ట్రస్ట్ సభ్యులు తోట సాయి గారికి మంగళవారం రాత్రి గోకవర- తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ సూర్య దేవాలయం అభివృద్ధి తన వంతు సహాయ,సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. గతంలో సూర్య దేవాలయం ఆలయం వద్ద అన్నదానం షెడ్డు నిర్మాణానికి రూ. 2 లక్షలు రూపాయలు, అన్నసమారాధన కార్యక్రమానికి రూ. లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. మరలా ఇప్పుడు ఆలయ నిర్మాణానికి రూ.లక్ష రూపాయలు విరాళం అందించడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సూర్యాపీఠం ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజం గెలిచింది



**నంద్యాల:సెప్టెంబర్=09 ప్రజాజ్యోతి** గొడ్డలి పార్టీ రాజకీయ కక్ష సాధింపు కోసం మూడేళ్ల క్రితం చంద్రబాబు నాయుడు గారిని అక్రమ కేసులో నిర్బంధించింది సరిగ్గా ఈ రోజే. నాటి నుండి 53 రోజులపాటు ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి మొత్తం నిజం గెలవాలి అంటూ చంద్రబాబు నాయుడు గారికి మద్దతుగా నిలిచింది నిజం గెలిచింది చంద్రబాబు నాయుడు నిర్బంధం నుంచి విడుదలయ్యారు. అక్రమ కేసులన్నీ న్యాయస్థానాలు కొట్టేశాయి. నిజం గెలిచింది. నాటి చీకటి రోజులను గుర్తు చేసుకుంటూ.. తెలుగుజాతి మద్దతుకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు

# నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతుల రుణాలు రద్దుచేయాలి ఉచిత పంటల బీమా రైతులందరికి వర్తింప చేయాలి



**నంద్యాల:సెప్టెంబర్=09 ప్రజాజ్యోతి** రైతుల పట్ల కనికరం లేని కూటమి సర్కారు. నంద్యాల జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టండి. రైతుల మొత్తం రుణాలను రద్దు చేయాలి. ఉచిత పంటల బీమా రైతులందరికీ వర్తింప చేయాలి.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా విస్తృతసమావేశం జిల్లా అధ్యక్షుడు ఏ. రాజశేఖర్ గారిఅధ్యక్షతన జరిగినది. నంద్యాల జిల్లా కార్యదర్శి టి. రామచంద్రుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పరిస్థితులు తీవ్రంగా ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. జిల్లాసాధారణ వర్షపాతం 724.9 మిల్లీమీటర్ల కంటే 53% లోటు వర్షపాతం నమోదు అయినది, ఖరీఫ్ సీజన్లో రెండు 229230 హెక్టార్లలో సాగవ్వాల్సి ఉండగా 130039 హెక్టార్లు మాత్రమే సాగు అయింది. సాగైన పంటలలో సగభాగం పైగానే పూర్తిగా ఎండిపోయినది. 20% మీద బోర్ల వద్ద పంటలు ఉన్నా కూడా చేతికి వస్తాయా లేదా అన్న అనుమానంతో రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. బోర్లలో భూగర్భ జలం రోజురోజుకు పూర్తిగా తగ్గిపోతుంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా నంద్యాల జిల్లాను ప్రకటించాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం కరువుతో అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో కరువు సమస్య గురించి పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా వేసిన పంటలను ఎండిపోయాయి. ఫలితంగా రైతులు ఒక్కొక్క ఎకరా మీద 20 వేల రూపాయల వరకు పెట్టుబడి డబ్బులు మరియు ముందస్తుగా చెల్లించిన కౌలు డబ్బులు నష్టపోతున్నారు. కరువు ప్రమాణాలు ప్రకారం రాష్ట్రంలో కరువు పరిస్థితులు స్పష్టంగా కళ్ళముందే కనబడుతుంటే, కేవలం బీమా ప్రీమియం రైతులతో కట్టించండి అని ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలకు చెప్పడం తప్ప, కరువు ప్రాంతాల ప్రకటన చేయడం లేదు. కావున రైతుల తరపున నిలబడే ప్రభుత్వంగా నిరూపించుకోవాలనే చిత్తశుద్ధి ఉంటే వెంటనే రాష్ట్రం లో కరువు ప్రాంతాలను ప్రకటించాలి, కరువు సహాయక చర్యలు ప్రారంభించాలి, రైతుల అన్ని రకాల రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రైతులందరికీ పంటల బీమా గుర్తింపచేసి, బీమా పరిహారం చెల్లించాలని కోరారు. అలాగే మూగజీవాలకు మేత కొరత లేకుండా ప్రభుత్వమే గడ్డి కేంద్రాలను ఏర్పాటు చేసి ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. అలాగే అన్ని గ్రామాల్లోని పేదలకు పని కల్పించాలని, కరువు కూపన్లు పంపిణీ చేసి ఉచితంగా బియ్యం, నిత్యావసరవస్తువుల ధరలు పంపిణీ చేయాలని కోరారు. వీటి అమలు కోసం సెప్టెంబర్ 10వ తేదీ నుండి 20 తేదీ వరకు అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని, సెప్టెంబర్ 25 జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి .సుబ్బరాయుడు, వెంకటేశ్వర రావు, సహాయ కార్యదర్శిలు సురేష్, రామ్మోహన్, వీరన్న తో పాటు జిల్లాలోని అన్ని మండలాల రైతులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ ప్రపంచ వేదికపై భారత్‌కు పతకమే లక్ష్యం

### అమెరికా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు డి.వి.శంకరరావు

### ఆర్థిక సాయం కోసం ప్రభుత్వానికి వినతి





**ఎటపాక, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** 74 ఏళ్ల వయసులోనూ అసాధారణ పట్టుదలతో పవర్ లిఫ్టింగ్‌లో సాధన చేస్తున్న భద్రాచలానికి చెందిన క్రీడాకారుడు డి.వి. శంకరరావు అమెరికాలో జరగనున్న ప్రపంచ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ లో భారత్ తరపున పాల్గొననున్నారు. అంతర్జాతీయ పోటీలకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. అమెరికాలోని నెవాడా రాష్ట్రం రెనో నగరంలో అక్టోబర్ 15 నుంచి 24 వరకు ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్స్--2026లో మాస్టర్--4, 74 కేజీల విభాగంలో డి.వి. శంకరరావు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ నేపథ్యంలో పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి వాకాటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం, ఆయన సిఫార్సు, ఎండార్స్‌మెంట్ మేరకు హైదరాబాద్ ఎల్.బి. స్టేడియంలోని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలదేవిని శంకరరావు, ఆయన కోచ్ జి.వి. రామిరెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. గతంలో సాధించిన జాతీయ రికార్డులు, అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన వివరాలను అధికారులకు వివరించారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి తగిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో దక్షిణాఫ్రికా, టర్కీలో జరిగిన అంతర్జాతీయ పోటీలకు ఎంపికైనప్పటికీ వివిధ కారణాలతో పాల్గొనలేకపోయానని శంకరరావు తెలిపారు. ఈసారి అమెరికాలో జరిగే ప్రపంచ పోటీల్లో తప్పకుండా పాల్గొని భారతదేశానికి పతకం సాధించాలనే లక్ష్యంతో ఉన్నానన్నారు. తెలంగాణ ప్రభుత్వం, క్రీడా శాఖ ప్రోత్సాహం అందిస్తే అంతర్జాతీయ వేదికపై భారత త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేస్తానని పేర్కొన్నారు. శంకరరావు అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన విషయాన్ని ఆయన కోచ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.వి. రామిరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. శ్రీనివాస్‌రెడ్డి వెంటనే స్పందించి మంత్రి వాకాటి శ్రీహరిని కలిసి విషయాన్ని వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి సహాయానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.వి. రామిరెడ్డి, క్రీడాకారుడు డి.వి. శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ల పంపిణీ





**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రవేశిక స్థాయి శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు,టీ-షర్టుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,సేవాభావం,బృంద స్ఫూర్తి,శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా శిక్షణ అందించినట్లు పాఠశాల అధినేత దాసం శేషారావు తెలిపారు.శిక్షణలో ప్రార్థనా గీతం, జెండా గీతం,స్కౌట్ చట్టాలు, యూనిఫాం విధానం సెల్యూట్, మంచి అలవాట్లు సేవాభావం,శారీరక వ్యాయామాలు నాయకత్వం బృందంగా పనిచేయడం వంటి అంశాలను నేర్పించినట్లు పేర్కొన్నారు.ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, బాధ్యత, క్రమశిక్షణతో పాటు సమాజ సేవ పట్ల ఆసక్తి పెరిగిందన్నారు.పుస్తక జ్ఞానంతో పాటు జీవితానికి అవసరమైన విలువలను పెంపొందించడం లో స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ,శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులను అభినందించారు. స్కౌట్ మాస్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ "బీ ప్రిపేర్డ్-- ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండండి" అనే స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు దాకే సత్యనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల నియోజకవర్గంలో ప్రతి పంచాయతీ లో వైసిపి జెండా ఎగురవేయాలి

**-మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి**

**సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆదేశాల మేరకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి గారు స్థానిక ఎన్నికలపై అలాగే ఈ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక ఓటమిపాలనపై ఉరవకొండ నియోజకవర్గం లో ఉన్న ఎంపీపీలు జడ్పీటీసీలు మండల కన్వీనర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు దిశనిర్దేశం చేయడం జరిగింది.ముఖ్యంగా రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే స్థానిక ఎన్నికల్లో మన ఉరవకొండ నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా ఉరవకొండ నియోజకవర్గంలో ప్రతి పంచాయతీలో ప్రతి వార్డులో కచ్చితంగా పోటీ చేసి గెలవాలని సూచించారు. అధికార పార్టీ అరాచకాలను కుట్రలను తిప్పి కొట్టి ఏ ఒక్క ఎన్నిక కూడా ఏకగ్రీవం కాకుండా అధికార పార్టీపై పోరాడాలని కచ్చితంగా గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి గారితో పాటు జిల్లా అధికార ప్రతినిధి వీరన్న ఉరవకొండ నియోజకవర్గం లో ఉన్న ఎంపీపీలు జడ్పిటిసిలు మండల కన్వీనర్లు మాజీ సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మల నాయకత్వాన్ని ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారు

## పోడూరు మండలం క్లస్టర్ ఇన్ చార్జి గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు.

**పోడూరు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 9.** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రిగా శాఖాపరంగా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తూ పాలకొల్లు నియోజకవర్గం లో కోట్లాది రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి చేస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు నాయకత్వాన్ని పాలకొల్లు నియోజక వర్గం ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ -1 ఇన్చార్జ్ గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు అన్నారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాల లో పలు అభివృద్ధి పనుకు మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు మండల టిడిపి నాయకులు స్థానిక కూటమి నాయకులతో కలిసి బుధవారం ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా క్లస్టర్ -1,ఇన్ ఛార్జ్ గొట్టుముక్కల సూర్యనారాయణరాజు మాట్లాడుతూ మంత్రి నిమ్మల రామానాయుడు పాలకొల్లు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కొమ్ముచిక్కాలలో మంత్రి



రామానాయుడు శంకుస్థాపన చేసిన పనులు పూర్తికావడంతో మంత్రివర్యులు ప్రారంభించవలసి ఉందని స్థానిక నాయకులచే ప్రారంభించుకోవడానికి అవకాశం ఇచ్చినందుకు ఆనందపడుతున్నామన్నారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలో 15 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం, అల్లూరి సీతారామరాజు కాలనీలో 15 లక్షల నిధులతో సిసి రోడ్డు డ్రైన్ నిర్మాణం పెదపేటలో 15 లక్షల నిధులతో సీసీ రోడ్డు డ్రైన్ నిర్మాణం శెట్టి బలిజ వీధిలో 20 లక్షలు తో రోడ్డు నిర్మాణం కొత్తచెరువు రోడ్లులో రూ 27.50 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం అరుంధతి పేటలో రేవు నిర్మాణం రాజుల వీధిలో రేవు నిర్మాణం, స్థానిక పంట డ్యామ్ సమీపంలో పశువుల రేవు నిర్మాణం పనులు పూర్తి కావటంతో ఈరోజున ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కొమ్ము చిక్కాలలో గత 20 సంవత్సరాలుగా ఉన్న శివారు ప్రాంతాలకు మంచినీటి సమస్యను మంత్రి రామానాయుడు పరిష్కరించారని అన్నారు గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినందుకు గ్రామ ప్రజలు రామానాయుడుకే కృతజ్ఞతలు తెలియజేస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ పి రామభద్ర రాజు ఏఎంసి వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు మండల టిడిపి అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు కార్యదర్శి శీలం వాసు సమన్వయ కమిటీ సభ్యులు కుక్కల సత్యనారాయణ ఎలకల శ్రీనివాస్ గొట్టుముక్కల రఘురామరాజు స్థానిక నాయకులు కొసన అబ్బులు గుంటూరు రాజా కుచ్చర్లపాటి భారతి మంగతాయారు నాగరాజు బదరీ నారాయణ రాజు స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో కార్మిక సమస్యలు పరిష్కరించాలి

## మదనపల్లెలో ఆర్టీసీ జిల్లా స్థాయి కార్యాలయం ఏర్పాటు చేయాలి

## నూతన పరిశ్రమలు తీసుకురావాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**మదనపల్లి సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సాంబశివ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 9న విజయవాడలోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో అన్నమయ్య జిల్లాలో కార్మికుల సమస్యలు, యూనియన్ కార్యకలాపాలపై ఆయన మాట్లాడారు. అన్నమయ్య జిల్లా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ జిల్లాకు అవసరమైన పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు ఇంకా ఆశించిన స్థాయిలో లేవని అన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు, కార్మికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి అవకాశాలు లేకపోవడంతో జిల్లాకు చెందిన అనేక మంది యువత, కార్మికులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని, వలసలను నివారించేందుకు జిల్లాలోనే ఉపాధి కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఆర్టీసీ పరిపాలనా సౌలభ్యం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ జిల్లా స్థాయి కార్యాలయం (డిప్యూటీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ -- డిపిటివో కార్యాలయం) మదనపల్లెలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రానికి అనుగుణంగా




ఆర్టీసీ పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేసి కార్మికులు, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. అన్నమయ్య జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.31,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులపై జరుగుతున్న దోపిడీని అరికట్టి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మికుల హక్కులను కాపాడుతూ, జిల్లాలో పరిశ్రమలు--ఉపాధి--కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఏఐటీయూసీ తరఫున డిమాండ్ చేస్తున్నామని సాంబశివ తెలిపారు.

# చించినాడ బ్రిడ్జిపై ఆత్మహత్యల నివారణకు తగు రక్షణ చర్యలు

**చించినాడ బ్రిడ్జి ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి నిమ్మల.**

**అధికారులతో సమీక్ష, రక్షణ చర్యలకు మంత్రి ఆదేశాలు..**

**పాలకొల్లు, ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబరు 9:** వశిష్ఠ గోదావరిపై నిర్మితమైన చించినాడ బ్రిడ్జిపై ఇటీవల వరుసగా చోటు చేసుకుంటున్న ఆత్మహత్యల ఘటనల నివారణకు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. వరుసగా ఆత్మహత్యలు జరుగుతున్న నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలను చర్చించేందుకు పాలకొల్లులోని మంత్రి కార్యాలయంలో బుధవారం నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ హెడ్‌వర్క్స్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం చించినాడ గోదావరి బ్రిడ్జి వద్దకు వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చి ఆత్మహత్యల నివారణకు చేపట్టాల్సిన రక్షణ చర్యలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ చించినాడ గోదావరి బ్రిడ్జి ఆత్మహత్యలకు నిలయంగా మారటం దురదృష్టకరమన్నారు.. ఇటువంటి ఘటనలను శాశ్వతంగా రూపుమాపేందుకు బ్రిడ్జికి ఇరువైపులా మొత్తం 2.4 కిలోమీటర్ల పొడవునా సమగ్ర రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించామని మంత్రి తెలిపారు. బ్రిడ్జిపై ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించామని,.గోదావరి అందాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, అదే సమయంలో ఎవరూ బ్రిడ్జి నుంచి దూకే అవకాశం లేకుండా పటిష్టమైన నిర్మాణం ఉండాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఫెన్సింగ్‌కు సంబంధించిన పలు నమూనాలు, డిజైన్లను మంత్రి పరిశీలించారు. అవసరమైతే ఎంత ఖర్చయినా భరించి ప్రజల ప్రాణాలను కాపాడే విధంగా శాశ్వత పరిష్కారం అమలు చేయాలని అధికారులకు సూచించారు. చించి నాడ బ్రిడ్జికి సంబంధించి ఇప్పటికే పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నేషనల్ హైవే అథారిటీకి పలు లేఖలు రాసిన విషయాన్ని కూడా మంత్రి వివరించారు. నేషనల్ హైవే అథారిటీ రీజనల్ మేనేజర్



ఆర్.కే.సింగ్‌తో మంత్రి నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఫెన్సింగ్ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరా మన్నారు. బ్రిడ్జిపై రాత్రి వేళల్లో భద్రతను మరింత పెంచేందుకు ఇరువైపులా తొమ్మిది మీటర్ల ఎత్తులో మొత్తం 116 విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎవరూ ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రజలకు హితవు పలికారు. "అప్పులు, ఆర్థిక ఇబ్బందులు, వ్యక్తిగత కష్టాలు జీవితంలో తాత్కాలికమే అని ప్రాణం అమూల్యమైనది. సమస్యలకు ఆత్మహత్య ఎప్పటికీ పరిష్కారం కాదని ధైర్యంగా ఎదుర్కొంటే ప్రతి సమస్యకు మార్గం ఉంటుందని మంత్రి అన్నారు. గోదావరిలో దూకి ప్రాణాలు తీసుకోవద్దని మీపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులు, పిల్లలు, బంధువుల గురించి ఆలోచించాలని మంత్రి నిమ్మల సూచించారు. చించినాడ బ్రిడ్జిపై ఇకపై ఎలాంటి విషాద ఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రక్షణ చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు రుద్రరాజు సత్యనారాయణరాజు, నేషనల్ హైవే ఈ ఈ వెంకటరమణ, డిఇ శ్రీనివాస్ రావు, ఏఈఈ సబిరా, కన్జర్వెన్సీ ఈ శ్రీనివాస్, ఏ ఈ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ పిల్లి రమేష్

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10 గంటలకే పాఠశాలకు చేరుకున్న ఆయన, పదో తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను, అన్ని సబ్జెక్టుల ప్రగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో స్వయంగా చదివించి, రాయించి వారి నైపుణ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా డీఈఓ విద్యార్థులకు ప్రత్యేక మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. విద్యార్థి దశలోనే కష్టపడి, ఏకాగ్రతతో, ప్రణాళికాబద్ధంగా చదివితే తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని, సమాజానికి ఆదర్శంగా నిలవవచ్చని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికోసం తప్పనిసరిగా రెమిడియల్ బోధన తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి సబ్జెక్టుల వారీగా విద్యాబోధనను రివ్యూ చేశారు. భాషా ఉపాధ్యాయులు విద్యార్థులకు చదవడం, రాయడంపై పట్టు సాధించేలా ఉంటే, వారు సోషల్ సైన్స్ వంటి ఇతర సబ్జెక్టుల్లో కూడా సులువుగా రాణించగలరని సూచించారు. అలాగే గణిత ఉపాధ్యాయులు ఆరో తరగతి నుంచే విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలపై కూడికలు, తీసివేతలు, గుణకారాలు, చక్కని తర్ఫీదు ఇచ్చి, వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెన్నా శ్రీనివాస వెంకట శివప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆశాభి, సీఆర్పీలు రామకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## దండుపుంతలో ఘనంగా సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసాలు

**గర్భిణీలకు ఆశీర్వాదాలు.. చిన్నారులకు విద్యారంభం**



**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** రమణయ్యపేట గ్రామంలోని దండుపుంత ప్రాంతంలో స్థానిక జనసేన నాయకులు గిడుతూరి శ్రీను--యశోద దంపతుల ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి భర్త, టీడీపీ సీనియర్ నాయకులు పిల్లి సత్తిబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్యారంభానికి శ్రీకారం చుట్టారు. అలాగే గర్భిణీ మహిళలకు సంప్రదాయబద్ధంగా సామూహిక శ్రీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు పిల్లల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తాటికాయల వీరబాబు, రాయుడు అనిల్, కోడి సీతారామయ్య, కాళ్ల శ్రీను, యాదగిరి సత్యనారాయణ, కాకరపల్లి ప్రతాపు, గొడవర్తి చౌదరి, గొడవర్తి సందీప్, సుబ్బారాయుడు, రామిశెట్టి సునీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అధిక ధరల విక్రయాలపై చర్యలు తీసుకోండి

**: మాజీ ఎంపీటీసీ పితాని డిమాండ్!**





**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** కాకినాడ జిల్లాలోని పలు మద్యం షాపులలో నిబంధనలకు విరుద్ధంగా గరిష్ట విక్రయ ధర కంటే అదనంగా వసూలు చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకటరాము డిమాండ్ చేశారు. జిల్లాలో అన్ని రకాల బ్రాండ్‌ల మద్యం బాటిళ్లపై బహిరంగంగానే పది రూపాయల చొప్పున అదనంగా వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై జిల్లా ఎక్సైజ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు పట్టించుకోనట్లుగా వ్యవహరించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం ప్రియులు అనేక ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ ఇలాంటి దోపిడీ కొనసాగితే సామాన్యులు ఎవరికి చెప్పుకోవాలని ఆయన ప్రశ్నించారు. ఈ దోపిడీపై ఎక్సైజ్ శాఖ మంత్రికి వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదు పంపినట్లు పితాని వెంకటరాము వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, కూటమి ప్రభుత్వం ఇలాంటి అనధికారిక వ్యాపారాలపై ఉక్కుపాదం మోపాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో గ్రామస్థాయిలో ప్రజల ఓట్లపై ఈ ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ మంత్రి స్పందించి, మద్యం షాపుల్లో కేవలం ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు జరిగేలా జిల్లా అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేయాలని పితాని రాము పత్రికా ముఖంగా కోరారు.

## భూపతిపాలెం రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు సమగ్ర వైద్య ఆరోగ్య పరీక్షలు

**డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియాపై అవగాహన కల్పించిన వైద్య బృందం.**

**'ఫ్రైడే డ్రైడే' పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచన.**





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి), సెప్టెంబర్ 9:** గోకవరం మండలం భూపతిపాలెం ప్రభుత్వ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు సమగ్ర వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. తిరన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. అశోక్ కుమార్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, మంచి ఆరోగ్య అలవాట్లు, దోమతెరల వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రస్తుత వర్షాకాలంలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అత్యంత అవసరమని వైద్యాధికారి తెలిపారు. ప్రతి వారం 'ఫ్రైడే డ్రైడే' పాటిస్తూ ఇంటి, పాఠశాల పరిసరాల్లో నిల్వ నీటిని తొలగించాలని సూచించారు. అలాగే శుభ్రమైన తాగునీటిని వినియోగించడం, సమతుల్య పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని విద్యార్థులకు ఆరోగ్య విద్య అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు దినేష్, కుమారస్వామి, ఏపీహెచ్ఏ ఆచారి, నర్స్ గ్రేస్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్య సూచనలను తెలుసుకున్నారు.

# చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామ్యానికి 'చీకటి రోజు'

గన్నవరంలో కొవ్వొత్తులతో టీడీపీ శ్రేణుల వినూత్న నిరసన




**ఎటపాక, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** అక్రమ కేసులు బనాయించి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని నిర్బంధించిన రోజు ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి రోజని ఎటపాక మండల టీడీపీ అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టై నేటికి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా, ఎటపాక మండలం గన్నవరంలో టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పిలుపు మేరకు చంద్రబాబు జైలులో గడిపిన 53 రోజులకు గుర్తుగా సరిగ్గా 53 కొవ్వొత్తులు, దీపాలు వెలిగించి తమ నిరసన గళాన్ని చాటారు. ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ... చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆనాడు దేశ, విదేశాల్లోని తెలుగు ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి 'నిజం గెలవాలి' అంటూ అండగా నిలిచారని గుర్తు చేశారు. కుట్రలు, కుతంత్రాలను ఛేదించి చివరకు న్యాయమే గెలిచిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యండమూరిలో ఘనంగా 'ఇంటింటికి మీ తెలుగుదేశం' కార్యక్రమం



**కరప మండలం(ప్రజా జ్యోతి)**యండమూరు గ్రామంలో బుధవారం 'ఇంటింటికి మీ తెలుగుదేశం' కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సాధకబాధకాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు పాల్గొని, స్థానిక ప్రజలతో మాట్లాడారు. పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయడమే కాకుండా, ప్రజల సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ముఖ్య నేతల సమక్షం:ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ బుంగా సింహాద్రి ప్రధాన ఆకర్షణగా నిలిచారు.,కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ మద్దూరి స్వామి, యండమూరు సొసైటీ అధ్యక్షుడు వనుం విష్ణు కీలక పాత్ర పోషించారు. వీరితో పాటు పలివెల జానకిరామయ్య, సర్వసిద్ధి ఏడుకొండలు, మేడిశెట్టి పాండు, మేడిశెట్టి విష్ణు, రామచంద్రరావు, చంటమ్మ, పిల్లి శ్రీను, గుత్తాల శీను, రెడ్డి వీరవెంకట సత్యనారాయణ, పులపకూర శుభమహేష్, పాట్నీడి రాంబాబు, పంపన కన్నారావు, మేడిశెట్టి పట్టాభి, చాట్ర ఇమ్మానియేల్, పలివెల గాయత్రి, కొమిరిశెట్టి నర్సింగరావు, దొమ్మేటి వెంకటరమణ మరియు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.ద

# పెరిగిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలి

-- సిపిఐ

ధరల భారంతో సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం




**ప్రజాజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 9** ప్యాపిలి పట్టణంలో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే నియంత్రించాలని సిపిఐ మండల కార్యదర్శి మహేష్ డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబూని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయలు, పప్పులు, వంటనూనె, బియ్యం, పాలు తదితర వస్తువుల ధరలు సామాన్య ప్రజలకు అందనంత స్థాయికి చేరుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వ్యాపారుల అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, అధిక ధరలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలపై ధరల భారాన్ని మోపుతూ కార్పొరేట్, దళారీ వ్యవస్థలకు ప్రభుత్వం అండగా నిలవడం సరికాదన్నారు. నిత్యావసర వస్తువులపై జీఎస్టీ భారాన్ని తగ్గించాలని, ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పేదలకు సబ్సిడీపై నిత్యావసర వస్తువులు అందించాలని డిమాండ్ చేశారు. వెంటనే ధరలు తగ్గించకపోతే ప్రజలను సమీకరించి మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పట్టణ కార్యదర్శి వెంకటేష్, మనోహర్, రమేష్, రాము, వెంకటేష్, హమాలి సంఘం నాయకులు శ్రీనివాసులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పిఠాపురంలో వైభవంగా 'పోషణ మాసం' ప్రారంభం





**పిఠాపురం, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ పిఠాపురం ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం 'పోషణ మాసం' వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రాజెక్ట్ ఆఫీస్ నందు దుర్గాదేవి ఆధ్వర్యంలో, ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్. లక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ఎం. కృష్ణవేణి, ఇందిరానగర్ మెడికల్ ఆఫీసర్ ఎస్. వివేక్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, అధికారులు 'పోషణ మాసం' గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సిబ్బందితో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్. లక్ష్మి మాట్లాడుతూ... సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు నెల రోజుల పాటు ఈ పోషణ మాసం కార్యక్రమాలు ఐసీడీఎస్ పరిధిలో విస్తృతంగా జరుగుతాయని తెలిపారు. ఈ ఏడాది ఐదు ముఖ్యమైన థీమ్‌ల ఆధారంగా కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. వైవిధ్యభరితమైన పోషకాహారం మరియు ప్రోటీన్లు అంగన్వాడీ కేంద్రాల్లో వేడిగా వండిన భోజనం అందించడం సమాజ భాగస్వామ్యం మరియు బాధ్యతాయుత ప్రవర్తనపోషణ ప్రాథమిక విద్య మరియు బాలల వికాసం ప్రధానమంత్రి మాతృ వందన యోజన మరియు మాతృ సంరక్షణఈ ఐదు అంశాలపై అంగన్వాడీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని పీడీ ఆదేశించారు. నెల రోజుల పాటు స్థానిక పాఠశాలల్లో విద్యార్థులకు, గృహ సందర్శనల ద్వారా కుటుంబ సభ్యులకు, గర్భిణులకు, బాలింతలకు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరికీ పోషకాహారంపై సంపూర్ణ అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అంగన్వాడీ సిబ్బందిని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చేబ్రోలులో కొత్త పింఛన్ల దరఖాస్తులు, తాగునీటి సదుపాయాల పరిశీలన




**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలు గ్రామ పంచాయతీలో మండల అధికారులు విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో కొత్త పింఛన్ల దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియతో పాటు లబ్ధిదారులకు అందుతున్న తాగునీటి సదుపాయం, ఇతర మౌలిక వసతులపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కె. శైలజ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్. సెలట్ రాజు, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి. హెచ్. వెంకటేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్లు అందేలా దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా గ్రామస్తులకు తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, పారిశుధ్యం తదితర ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు సక్రమంగా అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పండూరులో డ్రోన్ సాంకేతికతపై వ్యవసాయ విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన




**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** ఆధునిక వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికత వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కాకినాడ రూరల్ పరిధిలోని పండూరు గ్రామంలో ప్రత్యేక క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఐడియల్ డిగ్రీ కళాశాల వ్యవసాయ విభాగానికి చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని డ్రోన్ల ద్వారా పంటలపై ద్రావణాలను పిచికారీ చేసే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. సహజ సిద్ధమైన వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా ఫిష్ అమినో యాసిడ్, తూటికాడ కషాయం వంటి జీవ ద్రావణాలను డ్రోన్ సహాయంతో పంటలపై ఏ విధంగా పిచికారీ చేయాలో విద్యార్థులకు వివరించారు. సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే డ్రోన్ సాంకేతికత ద్వారా చాలా తక్కువ సమయంలో, ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేయవచ్చని నిపుణులు తెలిపారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా, శ్రమ మరియు సమయం ఆదా అవుతాయని విద్యార్థులు తెలుసుకున్నారు. పర్యవేక్షణ ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ సంస్థ ఎఫ్ ఎం టి ప్రతినిధి జి. పాపారత్నం సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఐడియల్ కళాశాల వ్యవసాయ విభాగం అధ్యాపకులు కె. రాజు పర్యవేక్షణలో విద్యార్థులు క్షేత్రస్థాయిలో డ్రోన్ పనితీరును, దాని ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు, విద్యార్థులు అలవర్చుకోవాలని ఈ సందర్భంగా నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# దుర్గాడ శివాలయంలో మాస శివరాత్రి వేడుకలు

: రామలింగేశ్వర స్వామికి విశేష అభిషేకాలు



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో వేంచేసియున్న ప్రసిద్ధిగాంచిన ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మాస శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ప్రతిష్టాపన జరిగి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న (స్వర్ణోత్సవ) సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణ మాసం, బుధవారం మరియు మాస శివరాత్రి కలసి వచ్చిన పర్వదినం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరుల ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రోక్తంగా మహాగణపతి పూజ, మహన్యాస పారాయణం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఏకాదశ ద్రవ్య మహా రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం రామలింగేశ్వర స్వామి వారిని నూతన వస్త్రములతో విశేషంగా అలంకరించారు. అదేవిధంగా ఉమాదేవి అమ్మవారికి లలితా సహస్రనామాలతో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. చివరగా స్వామి, అమ్మవార్లకు సప్త హారతులు, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సేవా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ఆలయ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ప్రతి నెల మాస శివరాత్రి రోజున స్వామివారికి ఇలాంటి విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవా సభ్యులు, గ్రామ ప్రముఖులు మరియు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# తణుకు నియోజకవర్గం లో రాష్ట్ర అధికార ప్రతినిధి మురళిరాజు పర్యటన




**పశ్చిమగోదావరి జిల్లా సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు అనగా తణుకు పట్టణ లయన్స్ క్లబ్ లో లిజిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ ముదునూరి ప్రసాద్ రాజు అధ్యక్షతన లో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమన్వ కమిటీ సమావేశాల్లో తణుకు నియోజవర్గ స్థాయిలో వై.యస్.ఆర్.సి. పి ఐడీ కార్డ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళికృష్ణంరాజు ,తణుకు నియోజవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు కారుమూరి వెంకట్ నాగేశ్వరరావు సతీమణి శ్రీమతి లక్ష్మికిరణ్ ,ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్ సతీమణి శ్రీమతి కీర్తి వంకా రవీంద్రనాథ్ ,పార్లమెంట్ ఇన్చార్జ్ గూడూరు ఉమాబాల ,స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తణుకు నియోజకవర్గ పరిశీలకులు కొట్టు నాగు తణుకు మండలఅధ్యక్షులు నంద్యాల సీతారాం ,తణుకు టౌన్ ప్రెసిడెంట్ మరిశెట్టి శేషగిరి రాష్ట్ర కార్యదర్శి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు స్టేట్ జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాకీ కార్యక్రమానికి హాజరైన వైసిపి నాయకులు



**సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** అనంతపురం జిల్లా వైసీపీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థలు ఎన్నికల గురించి కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాల గురించి జిల్లా వైసీపీ అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జులు తో పార్టీ కోఆర్డినేటర్ పెద్దలు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డి గారు ప్రసంగిస్తూ వచ్చే స్థానానికి ఎన్నికల్లో ఓటమి ప్రభుత్వానికి ధీటుగా ఎదుర్కొని అన్ని స్థానాల్లో పోటీ చేసి కచ్చితంగా గెలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు.

## నిజం ఎప్పటికీ గెలుస్తుంది ప్యాపిలి టీడీపీ ఆధ్వర్యంలో "నిజం గెలిచింది" కార్యక్రమం



**ప్యాపిలి, ప్రజాజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 9** నిజం ఎప్పటికీ గెలుస్తుందని నిరూపిస్తూ ప్యాపిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం "నిజం గెలిచింది" అనే కార్యక్రమం చేపట్టారు.డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్యాపిలి టీడీపీ ఇన్చార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో, ప్యాపిలి పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొంగనపల్లి మధు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. గత మూడు సంవత్సరాల క్రితం ఇదే రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఎలాంటి కారణాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందని, అయినా చివరకు న్యాయం, నిజం గెలిచిందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. అందుకు గుర్తుగా టీడీపీ కార్యాలయం ముందు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాజాఫీరా, తోప్పెల శ్రీనివాసులు, గండికోట రామాంజనేయులు, గండికోట రమేష్, ఏనుమర్రి రాంభూపాల్, ప్రిన్సిపల్ మధు, రామ్మోహన్ యాదవ్, పుల్లయ్య, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు

## కౌతాళంలో 'నిజం గెలిచింది' కార్యక్రమం

:-53 దీపాలతో సంఘీభావ కార్యక్రమం



**కౌతాళం, సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులో 53 రోజుల పాటు జైలులో ఉన్న ఘటనకు మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని నిర్వహించాము మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఎన్, రాఘవేంద్ర రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉల్లిగయ్య ఆదేశాల మేరకు, టీడీపీ నాయకులు, సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు, మండల అధ్యక్షులు సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు మాట్లాడుతూ ఈ సందర్భంగా 53 దీపాలు వెలిగించి, నిజం,న్యాయం, ధర్మం ఎల్లప్పుడూ గెలుస్తాయనే సందేశాన్ని ప్రజలకు చాటి చెప్పాలని అన్నారు,స్కిల్ డెవలప్ మెంట్ లోఎటువంటి అవినీతి,అక్రమాలు జరగకపోయినప్పటికి కక్ష సాధింపు చర్యల్లో భాగంగా వైఎస్.జగన్ ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు రాజమండ్రి జైలులో పెట్టి వేధించినందున జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు 11 సీట్లతో బుద్ధి చెప్పారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు,మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్,టౌన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ రాజానంద్ సార్ , క్లస్టర్ ఇంచార్జ్,లు సులేఖరి ఈరన్న, కాత్రికి చంద్ర, యూనిట్ ఇన్చార్జ్ నబి,తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, సభ్యులు,బూత్ కన్వీనర్లు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుకుంద గ్రామంలో నిజం గెలిచింది కార్యక్రమం



**కౌతాళం, సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి నేటికీ మూడేళ్లు పూర్తైయింది.ఈ సందర్భంగా మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు ఉరుకుంద గ్రామంలో టీడీపీ లీడర్ మహాదేవ ఆధ్వర్యంలో నిజం గెలిచింది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు నరసప్ప,చిన్ను, భీమయ్య, తాయప్ప, ఈరప్ప తదితరులు పాల్గొన్నారు.

# మారణాయుధాలతో రోడ్డెక్కిన ముఠాకు పోలీసుల ఆపరేషన్‌తో చెక్.

-దారిదోపిడీకి పథకం వేసినా.. పోలీసుల నిఘా నుంచి తప్పించుకోలేరు.
-నేరానికి ఎన్ని ఎత్తుగడలు వేసినా.. చట్టం ముందు దొంగల ఆట సాగదు.
-ప్రజల భద్రతే పోలీసుల తొలి బాధ్యత.. నేరస్తులపై కఠిన చర్యలే లక్ష్యం.
-హైవేపై దోపిడీకి సిద్ధమైన ముఠా.. పోలీసుల వలలో 11 మంది.
-నేరాలకు పాల్పడితే చట్టం తన పని తాను చేసుకుంటుంది.
-దొంగల ముఠా కదలికలపై నిఘా.. పక్కా సమాచారంతో పోలీసుల దెబ్బ.
-దోపిడీకి ముందే ముఠా అరెస్ట్.. పోలీసుల అప్రమత్తతకు నిదర్శనం.
-మారణాయుధాలు చేతబట్టి తిరిగినా.. పోలీసుల ముందు ఆట కుదరదు.







**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్:సెప్టెంబర్ 09:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:హిందూపురం పట్టణ శివారులో హైవేపై దారిదోపిడీకి సిద్ధమవుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను హిందూపురం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు హిందూపురం అడిషనల్ ఎస్పీ శ్రీ కె వి మహేష్ పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వహించారు 09-09-2026 ఉదయం హిందూపురం టౌన్‌లోని సింగిరెడ్డిపల్లి శివారులో శిరా--కొడిగెనహళ్లి ఎన్ హెచ్ - 544-ఎమ్ రహదారి వద్ద కొంతమంది వ్యక్తులు అనుమానాస్పదంగా మారణాయుధాల తో సంచరిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సమాచారం మేరకు హిందూపురం వన్ టౌన్ సీఐ శ్రీ జె. ప్రసాద్ బాబు హిందూపురం రూరల్ మరియు అప్గ్రేడ్ సీఐ సి ఆంజనేయులు జనార్ధన్ హిందూపురం 2 టౌన్ సీఐ అబ్దుల్ కరీం వన్ టౌన్ ఎస్ఐ ఎం రాజేష్ మరియు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు విచారణలో నిందితులు హైవేపై రవాణా అవుతున్న పందుల లోడును దారి కాచి పందులను దొంగిలించేందుకు సిద్ధమైనట్లు వెల్లడైంది వీరి వద్ద నుండి మారణాయుధాలు దాడికి ఉపయోగించేందుకు వాహనాల్లో ఉంచుకున్న రాళ్లు ఖాళీ కూల్‌డ్రింక్ సీసాలు స్వాధీనం చేసుకున్నారు అరెస్టయిన నిందితులు ఎరికల చంద్రశేఖర్ 30 సంవత్సరాలు సాకే రాజేష్ 28 సంవత్సరాలు ఎరికల రమేష్ 35 సంవత్సరాలు వెంకటేష్ అలియాస్ బొంగలి 23 సంవత్సరాలు బెస్త రాకేష్ అలియాస్ రాఖి 26 సంవత్సరాలు సాకే మహేష్ 26 సంవత్సరాలు ఎరికల గంగన్న 20 సంవత్సరాలు నడిమిండ్ల లక్ష్మణ్ 22 సంవత్సరాలు ఎరికల సునీల్ అలియాస్ కాకోడు 22 సంవత్సరాలు జె రోహిత్ అలియాస్ పిల్లి 23 సంవత్సరాలు వెంకటేష్ అలియాస్ చెవులోడు 19 సంవత్సరాలు స్వాధీనం చేసుకున్న సొత్తు 2 బొలెరో పికప్ వాహనాలు 6 పిడిబాకులు దాడికి ఉపయోగించేందుకు వాహనాల్లో ఉంచుకున్న రాళ్లు 20 ఖాళీ కూల్‌డ్రింక్ సీసాలు 8,50,000 నగదు పలు పాత నేరాల్లో ప్రమేయం విచారణలో నిందితులు గతంలో అనంతపురం జిల్లా శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన దొంగతనాలు పోలీసులపై దాడి హత్యాయత్నం తదితర కేసుల్లో తమ ప్రమేయాన్ని వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. 07-08-2026న హిందూపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సీ .ఆర్. నంబర్.120/2026 కేసులో అలాగే 28-08-2026న పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సీ.ఆర్.నంబర్.64/2026 కేసులో పోలీసులను అడ్డుకుని వారిపై రాళ్లు సీసాలు విసిరి దాడికి పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు అలాగే 27-08-2026 రాత్రి హిందూపురం టౌన్ దండు రోడ్డులోని ఎరికల నాగభూషణం ఇంటి వద్ద 10 పందులను దొంగిలించిన కేసులో కూడా వీరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు తెలిపారు గతంలో డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డోన్--గుత్తి రహదారిలో పెట్రోల్ బంక్ వద్ద దొంగతనానికి ప్రయత్నిస్తూ పట్టుకునేందుకు వచ్చిన పోలీసుల పై కూడా దాడి చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు నిందితులపై నమోదైన ముఖ్యమైన కేసులు హిందూ పురం వన్ టౌన్ ఉరవకొండ తాడిపత్రి టౌన్ తాడిపత్రి రూరల్ గుంతకల్లు రూరల్ కసాపురం ఎల్లనూరు కళ్యాణ దుర్గం అర్బన్ డోన్ రూరల్ అమరాపురం నల్లమాడ బుక్క రాయసముద్రం తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలు పోలీసులపై దాడులు హింసాత్మక నేరాలకు సంబంధించిన పలు కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు అరెస్టయిన నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు ఈ కేసులో ప్రతిభ కనబరిచిన హిందూపురం వన్ టౌన్ సీఐ జె ప్రసాద్ బాబు హిందూపురం రూరల్ మరియు అప్గ్రేడ్ సిఐ సి ఆంజనేయులు జనార్ధన్ హిందూపురం వన్ టౌన్ ఎస్ఐ ఎం. రాజేష్ మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు

## చంద్రబాబు అరెస్టు ఘటనకు మూడేళ్లు

### - కిరికేరలో టీడీపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: సెప్టెంబర్ 09:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు ఘటనకు మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా కిరికేర గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు 2023 సెప్టెంబర్ 9వ తేదీన అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. అనంతరం సుమారు 53 రోజుల పాటు వివిధ పరిణామాల మధ్య ఆయన జైలులో ఉండి 2023 అక్టోబర్ 31వ తేదీన విడుదలయ్యారని తెలిపారు ఈ ఘటనను స్మరించుకుంటూ చంద్రబాబు నాయుడికి సంఘీభావంగా కిరికేర పంచాయతీ లో టీడీపీ నాయకులు కార్యకర్తలు కొవ్వొత్తులు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్య పరిరక్షణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని పేర్కొన్నారు ఆయన అరెస్టు సమయంలో టీడీపీ శ్రేణులు ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు కిరికేర గ్రామంలో నిర్వహించిన ఈ కొవ్వొత్తుల ర్యాలీలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీ భావాన్ని తెలిపారు పార్టీ నాయకులు కార్యకర్తలు కొవ్వొత్తులు చేతబట్టి ర్యాలీగా ముందుకు సాగుతూ చంద్రబాబు నాయుడికి మద్దతుగా నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో హిందూపురం మండలం టీడీపీ కన్వీనర్ హెచ్ ఎన్ రాము మాజీ ఎంపీటీసీలు అంజి ప్రకాష్ ఆంజనేయులు మదన్ గోపాల్ రెడ్డి ముస్తఫా నారాయణప్ప మూర్తి ఆచారి రామగిరి సూరి పూజారి రవి అశ్వతప్ప జయరాం ముజీబ్ తదితరులు పాల్గొన్నారు అలాగే కిరికేర పంచాయతీకి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆంధ్ర సరిహద్దులో జల చౌర్యాన్ని అరికట్టాలి



### జిల్లా తెలుగు రైతు సంఘం అధికారి ప్రతినిధి పి.సాయిబాబా

**కౌతాళం,సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి** ఆంధ్ర సరిహద్దు కిలో మీటర్ 251 వద్ద తుంగభద్ర ప్రాజెక్టు (టి.బి.పి.) ఎల్.ఎల్. సీ. కాలువకు అందాల్సిన నీటి ప్రవాహం తగ్గిపోవడానికి కారణాలను పరిశీలించి, జల చౌర్యాన్ని అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ బుధవారం కర్నూలు జిల్లా తెలుగు రైతు సంఘం అధికార ప్రతినిధి పి. సాయి బాబు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ , జల వనరుల శాఖ మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ టి.బి.పి. ఎల్.ఎల్.సీ. ప్రాజెక్టు డిజైన్ ప్రకారం ఆంధ్ర సరిహద్దు వద్ద 750 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండాల్సి ఉందన్నారు.ప్రస్తుత నీటి సంవత్సరంలో 670 క్యూసెక్కుల ఇండెంట్ మాత్రమే కోరినప్పటికీ ప్రస్తుతం ఆంధ్ర సరిహద్దుకు 300 క్యూసెక్కులకు మించి నీరు రావడం లేదని తెలి పారు. సంబంధిత ఇంజినీర్లకు తగిన ఆదేశాలు జారీ చేసి, నాన్-ఆయకట్టు ప్రాంతాలకు నీటి మళ్లింపును నియంత్రించ డంతో పాటు జల చౌర్యాన్ని అరికట్టాలని కోరారు. అవసరమైతే సిఆర్పిఎఫ్ బలగాల సహకారంతో అక్రమ నీటి వినియోగాన్ని నియంత్రించి, ఆంధ్ర సరిహద్దుకు కనీసం 580 క్యూసెక్కుల నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సకాలంలో చర్యలు చేపడితే కర్నూలు జిల్లాలోని రైతులకు సాగునీటితో పాటు ప్రజలకు తాగునీటి సమస్య కూడా కొంత వరకు పరిష్కారమవుతుందని టీడీపీ తెలుగు రైతు సంఘం అధికార ప్రతినిధి పి.సాయిబాబు పేర్కొన్నారు.

## బాలికపై అత్యాచారయత్నం



**నంద్యాల ఆళ్లగడ్డ:సెప్టెంబర్=09 ప్రజాజ్యోతి**
**నంద్యాల :** ఆళ్లగడ్డ పరిధిలో బాలికపై అత్యాచారయత్నం బాలికను ముళ్ల పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారయత్నం చేసిన యువకుడు బాలిక కేకలు వేయడంతో అప్రమత్తమైన స్థానికు లు యువకుడికి దేహశుద్ధి చేసి, పోలీసులకు అప్పగించిన స్థానికులు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## నారా చంద్రబాబు ప్రజా నాయకుడు

- రాష్ట్ర చరిత్రలోనే సెప్టెంబర్ 9 చీకటి రోజు
- ప్రజాబలంతోనే చంద్రబాబు విజయం సాధించారు
- వైసిపి నిరంకుశ వైఖరికి చరమగీతం పాడారు
- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** 2023 లో నాటి ప్రతిపక్ష నేత ,నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడిని గొడ్డలి పార్టీ వైసిపి అక్రమ కేసు బనాయించి వేధించిన సెప్టెంబర్ 9 వ తేదీ రాష్ట్ర చరిత్రలోనే అత్యంత చీకటి రోజు అని రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ అన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా నాడు చంద్రబాబు ను అరెస్ట్ చేసి 53 రోజులు పాటు వేధించడం అత్యంత దారుణమైన విషయమన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ద్వారా శ్రీకారం చుడితే ,కేవలం రాజకీయ కక్ష సాధింపులతో ఎటువంటి ఆధారాలు లేకుండా అరెస్ట్ చేసి రాజమండ్రి కర్మాగారంలో ఆయనను మానసికంగా శారీరకంగా హింసించడం బాధాకరమన్నారు. అటువంటి గొడ్డలి పార్టీ వైసిపి దారుణాలకు,పతనానికి ఇదే రోజున ప్రజలంతా ఏకతాటిపై నిల్చున్నారన్నారు. ప్రజాబలంతోనే చంద్రబాబు నాయుడు ఘన విజయం సాధించారని పేర్కొన్నారు. నాలుగున్నర దశాబ్దాలకు పైగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు ఎటువంటి అవినీతి ,అక్రమాలకు తావులేకుండా ప్రజలకు పారదర్శక పాలన అందించారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండేళ్లలోనే అటు స్త్రబ సంక్షేమం ,ఇటు అభివృద్ధిని చేపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళ్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి శ్రీనివాస రావు ,తెలుగు దేశం మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టును జయించిన చంద్రబాబు..నిజం గెలిచింది-వెన్నా శివ

## కత్తిపూడిలో 53 కొవ్వొత్తులతో టీడీపీ శ్రేణుల కార్యక్రమం




**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో శంఖవరం మండలం కత్తిపూడి టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్టు చేసిన ఘటనకు నిరసనగా 53 కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ.. ప్రజల కోసం నిరంతరం పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారని విమర్శించారు. చంద్రబాబు అరెస్టు సమయంలో టీడీపీ శ్రేణులు,ప్రజలు తీవ్ర ఆవేదనకు గురయ్యారని అన్నారు. అక్రమ కేసులతో చంద్రబాబు రాజకీయ ప్రస్థానాన్ని అడ్డుకోవాలని ప్రయత్నించినా ప్రజలు ఆయనకు అండగా నిలిచారని పేర్కొన్నారు. చంద్రబాబుపై ఎన్ని కుట్రలు,అక్రమ కేసులు పెట్టినా ఆయన వెనక్కి తగ్గలేదని న్యాయపోరాటం ద్వారా నిజం వెలుగులోకి వచ్చిందని వెన్నా శివ అన్నారు. చంద్రబాబు అరెస్టు విషయంలో జరిగిన పరిణామాలను ప్రజలు నిశితంగా గమనించారని,చివరకు నిజమే గెలిచిందని పేర్కొన్నారు. చంద్రబాబుపై జరిగిన అన్యాయానికి ప్రజలే తమ తీర్పుతో సమాధానం చెప్పారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు నాయకత్వం అవసరమని,ఆయనపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ఎవరూ దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,గ్రామ అధ్యక్షుడు కేలంగి జన,మాజీ ఎంపీటీసీ సాధనాల లక్ష్మీబాబు,టీడీపీ సీనియర్ నాయకులు కొయ్యా రమణ,రౌతు శివ,గాబు శివ, దేశీలింక వెంకటరమణ,నాయుడు బుజ్జి,నక్కా శ్రీను, ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయుడు సూరిబాబు,తోట శివరాజ్,కోటిపల్లి కాశీతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో ఘనంగా 'నిజం గెలిచింది' కార్యక్రమం

: చంద్రబాబు నాయకత్వానిదే అంతిమ విజయం

కుట్రలు, అబద్ధాలు నిజం ముందు నిలవవు

అక్రమ కేసులు, అరెస్టులకు కాలమే సమాధానం చెప్పింది

పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన



**గొల్లప్రోలు, సెప్టెంబరు 9 (ప్రజా జ్యోతి):** అధికార బలం, రాజకీయ కుట్రలతో అబద్ధాలను ఎంత గట్టిగా ప్రచారం చేసినా, నిజం ముందు అవి ఎప్పటికీ నిలవవని గొల్లప్రోలు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు స్పష్టం చేశారు. "సత్యమే నిలిచింది.. నారా చంద్రబాబు నాయుడి నాయకత్వమే గెలిచింది" అని ఆయన ఉద్ఘాటించారు. బుధవారం గొల్లప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సుబ్బారావు ఆధ్వర్యంలో 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. 53 రోజులు పాటు చంద్రబాబు ఎదుర్కొన్న నిర్బంధాన్ని గుర్తు చేసుకొంటూ వెలిగించిన 53 దీపాలు ఆయన నమ్మకానికి నిదర్శనాలని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి గుండ్ర సుబ్బారావు సుదీర్ఘంగా మాట్లాడారు. గత పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని తెలుగుదేశం పార్టీని, దాని అగ్రనేతలను దెబ్బతీయడానికి ఎన్నో కుట్రలు పన్నారని ఆయన మండిపడ్డారు. రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగా అక్రమ కేసులు బనాయించారని, అన్యాయంగా అరెస్టులు చేసి నైతికంగా దెబ్బతీయాలని, భయభ్రాంతులకు గురిచేయాలని చూశారని ధ్వజమెత్తారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని అవమానాలకు గురిచేసినా, నిరంతరం ప్రజల కోసమే తపించే నారా చంద్రబాబు నాయుడును ఆపడం ఎవరి వల్లా కాలేదని గుండ్ర సుబ్బారావు పేర్కొన్నారు. చంద్రబాబుపై ప్రజల్లో ఉన్న నమ్మకం, ఆదరణ ఏ మాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతూ, చివరకు నిజం మరియు న్యాయాన్ని గెలిపించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం నారా చంద్రబాబు నాయుడిది మాత్రమే కాదని.. ఆయన నిజాయితీని, దూరదృష్టిని నమ్మిన ప్రతి పౌరుడిదని కొనియాడారు. కష్టకాలంలో ఆయన వెంట నడిచిన ప్రజా బాహుళ్యానికి, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకున్న ప్రతి ఒక్కరికీ ఈ విజయం దక్కుతుందని అభివర్ణించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి మరియు ప్రగతి పథంలో దూసుకుపోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,చంద్రబాబు నాయుడి అభిమానులు పాల్గొన్నారు. "చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# సీతాపురంలోని ముత్యాలమ్మ ఆలయానికి విద్యుత్ వెలుగులు

**ఎమ్మెల్యే మిరియాల శిరీష కృషితో నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు**

**సమస్య పరిష్కారంపై సీతాపురం గ్రామస్తుల కృతజ్ఞతలు**



**ఎటపాక, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం త్రిపుర పెంటవీడు పంచాయతీ పరిధిలోని సీతాపురం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి ఆలయానికి నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి కృషితో ఐదు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి ఆలయానికి విద్యుత్ సదుపాయం కల్పించారు. కొన్నేళ్లుగా ఆలయానికి విద్యుత్ సౌకర్యం లేక భక్తులు, గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. ఆయన వెంటనే ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఆమె స్పందించి విద్యుత్ అధికారులను సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో నెల్లిపాక ఏఈ సూరిబాబు ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది బుధవారం ఐదు నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి కొత్త విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేశారు. దీంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారం కావడంతో సీతాపురం గ్రామస్తులు, 9వ వార్డు ప్రజలు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వల్లభనేని చందు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే వాటిని తన సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. సీతాపురం ముత్యాలమ్మ ఆలయానికి విద్యుత్ సదుపాయం కల్పించిన ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఎటపాక మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దుద్దుకూరి సతీష్, 9వ వార్డు సభ్యుడు నాచు శ్రీను, స్థానిక నాయకులు మర్లపాటి రాజు, లింగాల వెంకన్న, పునుగుపాటి అప్పారావు, చల్లగురుగుల శ్రీను, చంటి, ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ కు మూడేళ్లు... కొవ్వొత్తులతో సంఘీభావం



**దువ్వూరు,సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** చంద్రబాబును అక్రమ కేసులో 53 రోజుల పాటు జైల్ లో నిర్బంధించి,3 సంవత్సరాల సందర్భంగా దువ్వూరు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి వద్ద బుధవారం 53 కొవ్వొత్తులతో తెలుగు తమ్ముళ్లు సంఘీభావం తెలిపారు. దువ్వూరు తెదేపా బోరెడ్డి రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో సంఘీభావం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరిగ్గా మూడేళ్ల కిందట ఇదే రోజున అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేశారని, ఆ కష్టకాలంలో ఆయనకు కొండంత అండగా నిలిచిన ప్రజలకు, అభిమానులకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారని వారు విమర్శించారు. చంద్రబాబు నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమని, ఎన్ని రకాల ఇబ్బందులు ఎదురైనా,ఎన్ని రకాలుగా వేధించినా వెనక్కి తగ్గకుండా ధైర్యంగా పోరాటం సాగించారని ఆకాశానికి ఎత్తేశారు. ఆ సమయంలో చంద్రబాబును ఏకంగా 53 రోజుల పాటు రాజమండ్రి జైలులో ఉంచడం రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే అత్యంత దారుణమైన ఘట్టమని అన్నారు. ఆయన అరెస్ట్తో రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశ విదేశాల్లోని తెలుగువారు కూడా ఆవేదన వ్యక్తం చేసి పెద్ద ఎత్తున నిరసనలకు దిగారని తెలిపారు. ధర్నాలు, రాస్తారోకోలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు చేపట్టి చంద్రబాబుకు తమ పూర్తి మద్దతుని తెలియజేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కోనేటి హరినాథ్, భాస్కర్ రెడ్డి, మైనార్టీ నాయకులు బందే ఖాన్, భాషా మోదీన్, వై గౌస్, బి హూసెన్ పీరా, బాషా మోధీన్, జీ, ఖాదర్, అందే శ్రీనివాసులు, కటారు కృష్ణయ్య, అర్ధాకుల వీరయ్య కొట్టే శేషయ్య మరియు తెదేపా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ



**తాళ్లపూడి, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి న్యూస్** గడిచిన ఆరు నెలల్లో పలు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా కోర్టులో సమర్థవంతంగా ట్రయల్ నిర్వహించిన తాళ్లపూడి ఎస్ఐ టి.రామకృష్ణ జిల్లా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ చేతుల మీదుగా ఎస్ఐ మరియు కేసుల దర్యాప్తులో సహకరించిన స్టేషన్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎస్ఐ టి.రామకృష్ణ చూపిన చొరవ, అంకితభావం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ టి.రామకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రశంసా పత్రం తనకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఉన్నతాధికారుల సూచనలు, సహకారంతో కేసుల్లో త్వరితగతిన శిక్షలు పడేలా చేయగలిగామని, భవిష్యత్తులో తాళ్లపూడి మండలంలో నేరాల నియంత్రణకు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం తాళ్లపూడి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్ఐ టి.రామకృష్ణను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

## కొండపల్లిలో ఘనంగా జాతీయ పోషణ మాసోత్సవాలు

**ఆహారం, ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి**

**అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**



**ఎటపాక, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం రాయన్నపేట పంచాయతీ పరిధిలోని కొండపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో 9వ జాతీయ పోషణ మాసోత్సవాలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. సీడీపీవో పి. అరుణ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నెల రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా "పోషణతో ఆరోగ్యం ఆరోగ్యంతో అభివృద్ధి" అనే అంశంపై గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించడం ద్వారా తల్లి, శిశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, వేడి భోజనం, ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ విధానం, ప్రధానమంత్రి మాతృ వందన యోజన వంటి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు కిరణ్‌కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు సావిత్రి, వరలక్ష్మి, ఆయా సీతమ్మ, ప్రీ-స్కూల్ పిల్లల తల్లులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు నిర్వహించాలి

**ఆర్డీవో చంద్ర మోహన్, డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్**






**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** రానున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బద్వేలు ఆర్డీవో కార్యాలయంలో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆర్డీవో చంద్ర మోహన్, డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు తమ పరిధిలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు. వినాయక మండపాల ఏర్పాటుకు ముందస్తు ఆన్‌లైన్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఉత్సవ నిర్వాహకులు 'గణేష్ ఉత్సవ్' పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే, మండపాల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా రహదారులను ఆక్రమించకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. బాణసంచా వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని అధికారులు సూచించారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా నిర్వాహకులు అన్ని నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని ఆర్డీవో చంద్ర మోహన్, డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ కోరారు.

# నారా చంద్రబాబు ప్రజా నాయకుడు

- రాష్ట్ర చరిత్రలోనే సెప్టెంబర్ 9 చీకటి రోజు
- ప్రజాబలంతోనే చంద్రబాబు విజయం సాధించారు
- వైసిపి నిరంకుశ వైఖరికి చరమగీతం పాడారు
- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**2023 లో నాటి ప్రతిపక్ష నేత ,నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడిని గొడ్డలి పార్టీ వైసిపి అక్రమ కేసు బనాయించి , వేధించిన సెప్టెంబర్ 9 వ తేదీ రాష్ట్ర చరిత్రలోనే అత్యంత చీకటి రోజు అని రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ అన్నారు. మూడేళ్ల క్రితం ఇదే రోజు చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను గుర్తుచేసుకుంటూ ,నాటి ఘటనకు నిరసనగా నిజం గెలిచింది నినాదంతో పొందూరు మండల కేంద్రంలో ఆమె స్వగృహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా నాడు చంద్రబాబును అరెస్ట్ చేసి 53 రోజులు పాటు వేధించడం అత్యంత దారుణమైన విషయమన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ద్వారా శ్రీకారం చుడితే ,కేవలం రాజకీయ కక్ష సాధింపులతో ఎటువంటి ఆధారాలు లేకుండా అరెస్ట్ చేసి రాజమండ్రి కర్మాగారంలో ఆయనను మానసికంగా శారీరకంగా హింసించడం బాధాకరమన్నారు. అటువంటి గొడ్డలి పార్టీ వైసిపి దారుణాలకు,పతనానికి ఇదే రోజున ప్రజలంతా ఏకతాటిపై నిల్చున్నారన్నారు. ప్రజాబలంతోనే చంద్రబాబు నాయుడు ఘన విజయం సాధించారని పేర్కొన్నారు. నాలుగున్నర దశాబ్దాలకు పైగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు ఎటువంటి అవినీతి ,అక్రమాలకు తావులేకుండా ప్రజలకు పారదర్శక పాలన అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండేళ్లలోనే అటు సంక్షేమం ,ఇటు అభివృద్ధిని చేపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళ్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి శ్రీనివాస రావు ,తెలుగు దేశం మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల నిర్వాహకులకు ఎస్పీ సూచనలు




**బాపట్ల సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గణేష్ మండపాల ఏర్పాటుకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ సూచించారు. వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.బుధవారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో పోలీస్, అగ్నిమాపక, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, మెరైన్ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. మండపాల ఏర్పాటుకు గణేష్ పోర్టల్‌లో దరఖాస్తు చేసి అనుమతులు పొందిన తర్వాతే విగ్రహ ప్రతిష్ఠ చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్, ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు, లైటింగ్, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు కల్పించాలని తెలిపారు.పోలీసులు అనుమతించిన మార్గాల్లోనే గణేష్ ఊరేగింపు నిర్వహించాలని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి లేదన్నారు. నిర్ణయించిన ప్రాంతాల్లోనే నిమజ్జనం నిర్వహించాలని, సముద్ర తీరాల్లో సూర్యాస్తమయం తర్వాత నిమజ్జనం చేయరాదని స్పష్టం చేశారు.సున్నిత ప్రాంతాల్లో ముందస్తు నిఘా, బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డీఎస్పీలు, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతుల సాగునీటి కష్టాలకు పరిష్కారం

**మురుకొండపాడులో ఎలక్ట్రిక్ పంప్‌హౌస్ ప్రారంభం**



**బాపట్ల సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మురుకొండపాడులో ఎలక్ట్రిక్ పంప్‌హౌస్ అందుబాటులోకి వచ్చింది. బాపట్ల మండలం మురుకొండపాడు,కుంకలమర్రు రోడ్డులో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సొంత నిధులతో ఏర్పాటు చేసిన పంప్‌హౌస్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలను కల్పించడమే లక్ష్యమన్నారు. పంప్‌హౌస్ అందుబాటులోకి రావడంతో పరిసర ప్రాంతాల్లోని రైతులకు సాగునీటి అవసరాలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుల సమస్యలను స్థానికంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సాగు సమయంలో నీటి లభ్యత రైతులకు ఎంతో కీలకమని, అందుకు అనుగుణంగా సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.పంప్‌హౌస్ ప్రారంభంతో స్థానిక రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చెన్నుపాటి కిషోర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దాసరి జాషువా డానియేల్, బెనహర్‌తో పాటు స్థానిక రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్ల దరఖాస్తు ప్రక్రియపై ఎంపీడీవో పరిశీలన

**ముద్దవరం, కొలుములపల్లిలో విస్తృత తనిఖీలు**



**బేతంచర్ల:సెప్టెంబర్9(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని ముద్దవరం, కొలుములపల్లి గ్రామపంచాయతీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎం. ఫజల్ రహిమాన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీల్లో పరిపాలనా కార్యక్రమాల నిర్వహణతో పాటు కొత్త పింఛన్లకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారుల ప్రక్రియపై అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.కొత్త పింఛన్‌దారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల అర్హతల పరిశీలన, దరఖాస్తుల్లో నమోదు చేయాల్సిన వివరాలు, అవసరమైన ధ్రువపత్రాలు, రికార్డుల్లో వివరాల నమోదు విధానంపై సిబ్బందికి ఆయన సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హులైన వారి నుంచే దరఖాస్తులు స్వీకరించాలని, పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.అర్హులైన ప్రజలకు పింఛన్ దరఖాస్తు విధానం, అవసరమైన ధ్రువ పత్రాలు, ఇతర మార్గదర్శకాలపై గ్రామపంచాయతీ సిబ్బంది పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. పింఛన్‌కు సంబంధించిన రికార్డులు, దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు సకాలంలో అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో తెలిపారు. గ్రామస్థాయిలో పింఛన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పైప్‌లైన్ నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్



**బేతంచెర్ల:సెప్టెంబర్9(ప్రజా జ్యోతి)** పట్టణంలోని రూ.17.25 లక్షల నగర పంచాయతీ నిధులతో చేపడుతున్న పైప్‌లైన్ నిర్మాణ పనులను నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి బుధవారం పరిశీలించారు. సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న సంపు నుంచి పాత బస్టాండ్ సమీపంలోని చిన్న హై స్కూల్ వరకు ప్రధాన రహదారి వెంట 1625 మీటర్లతో ఈ పైప్‌లైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చైర్మన్ తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత కోటపేట, తాసిల్‌పేట, పాత ఎమ్మార్వో కార్యాలయం, డాక్టర్ నాగరాజు సందు, అన్నారావు రోడ్డు, అగ్రికల్చర్ ఆఫీస్ రోడ్డు, మెయిన్ బజార్, జండాపేట, ఆసరిపేట ప్రాంతాలకు ప్రస్తుతం ఏడు రోజులకు ఒకసారి సరఫరా అవుతున్న నీరు రెండు రోజులకు ఒకసారి అందే అవకాశం ఉంటుందని చైర్మన్ చలం రెడ్డి చెప్పారు. బేతంచెర్ల పట్టణంలో రూ.17.25 లక్షల నగర పంచాయతీ నిధులతో చేపడుతున్న పైప్‌లైన్ నిర్మాణ పనులను నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి బుధవారం పరిశీలించారు. సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న సంపు నుంచి పాత బస్టాండ్ సమీపంలోని చిన్న హైస్కూల్ వరకు ప్రధాన రహదారి వెంట 1,625 మీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చైర్మన్ తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత కోటపేట, తాసిల్‌పేట, పాత ఎమ్మార్వో కార్యాలయం, డాక్టర్ నాగరాజు సందు, అన్నారావు సందు, అగ్రికల్చర్ ఆఫీస్ రోడ్డు, మెయిన్ బజార్, జండాపేట, ఆసరిపేట ప్రాంతాలకు ప్రస్తుతం ఏడు రోజులకు ఒకసారి సరఫరా అవుతున్న నీరు రెండు రోజులకు ఒకసారి అందే అవకాశం ఉంటుందని చెప్పారు. పైప్‌లైన్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని నగర పంచాయతీ సిబ్బందికి చైర్మన్ సూచించారు.

## ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**ఫోన్ చేసిన వెంటనే స్పందించి అనంతపురం వెళ్లేందుకు వాహనం ఏర్పాటు**

**చిన్నారి ప్రాణాపాయ పరిస్థితిలో అండగా నిలిచిన ప్రజానాయకుడు**

**ఎమ్మెల్యే సత్వర స్పందనకు కుటుంబ సభ్యులు, ఆంధ్రప్రభ విలేఖరి ప్రత్యేక కృతజ్ఞతలు**




**కంబదూరు సెప్టెంబర్: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు: ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, మానవత్వాన్ని చాటుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మరోసారి తన సేవాభావాన్ని నిరూపించుకున్నారు. కంబదూరు మండలం ఐపార్సపల్లి గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ విలేఖరి సూర్యనాయక్ కుమారుడు భరత్ రామ్ గత ఐదు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో స్థానిక వైద్యులు వెంటనే మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో అనంతపురానికి ఎలా వెళ్లాలో తెలియక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ సమయంలో సూర్యనాయక్ ఎమ్మెల్యే సురేంద్రబాబును ఫోన్ ద్వారా సంప్రదించి పరిస్థితిని వివరించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే సురేంద్రబాబు స్పందించి, చిన్నారి చికిత్స కోసం తక్షణమే అనంతపురం వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధితులకు సూచించారు. అనంతరం బస్టాండ్‌లో సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో కుటుంబ సభ్యులు మరింత ఇబ్బందికి గురయ్యారు. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే స్పందించి వాహనాన్ని ఏర్పాటు చేసి, చిన్నారిని అత్యవసరంగా అనంతపురానికి తరలించేలా సహకరించారు.ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వెంటనే స్పందించి వారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని ఎమ్మెల్యే సురేంద్రబాబు మరోసారి నిరూపించారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆపద సమయంలో తమకు తోడుగా నిలిచి, చిన్నారి చికిత్స కోసం సత్వర సహాయం అందించిన ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఆంధ్రప్రభ విలేఖరి సూర్యనాయక్, కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. “ప్రజలకు ఆపద వచ్చినప్పుడు వారికి అండగా ఉండడమే ప్రజాప్రతినిధిగా నా బాధ్యత” అనే భావనతో ఎమ్మెల్యే సురేంద్రబాబు చూపిన తక్షణ స్పందనపై స్థానికులు కూడా అభినందనలు వ్యక్తం చేశారు.

## పాత్రికేయులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి



**బేతంచెర్ల:సెప్టెంబర్,9(ప్రజా జ్యోతి)** నంద్యాల పట్టణంలో ఐ న్యూస్ ఛానల్ పాత్రికేయులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బేతంచెర్ల మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగ మధు, వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐ న్యూస్ విలేకరులు సురేష్, నాగచంద్రలపై నమోదైన నాన్-బెయిలబుల్ కేసులను ఎత్తివేయాలని కోరుతూ బేతంచెర్ల డిప్యూటీ తహశీల్దార్ మారుతికి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులు తమ విధులు నిర్వహిస్తున్న సమయంలో వారిపై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకుని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు వారల మద్దిలేటిస్వామి మదన భూపాల్ నాయుడు నాగ మధు వేణుగోపాల్ , బండ రాముడు, పోల నాగరాజు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కార్యకర్తకు అండగా వైసిపి పార్టీ

**-విస్తృత స్థాయి సమావేశంలో నాయకులు వెల్లడి-**



**బుట్టాయగూడెం సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):-** వైసిపి పార్టీ లో కష్టపడి పని చేసే ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఏలూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, మచిలీపట్నం పరిశీలకులు జెట్టి గురునాధ రావు, పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు, నియోజకవర్గ పరిశీలకులు శివాజీ రాజు వెల్లడించారు. పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం వైసిపి పార్టీ కార్యాలయం వద్ద బుధవారం నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త నిబద్ధతతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.పార్టీ లోనే ఉంటు పార్టీకి నష్టం కలిగించే పనులు చేయకూడదని అన్నారు.పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తల కోసం పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ప్రణాళిక కలిగి ఉన్నారని అన్నారు.ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఎంపిపి ఛాంబర్ అధ్యక్షులు పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు ఐడెంటి కార్డులు అందచేసిన రంగనాధరాజు.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 9.** పోడూరు మండలం తూర్పుపాలెం వైఎస్ఆర్సీపీ కార్యాలయం లో మాజీ మంత్రి,ఆచంట ఇంచార్జ్ చెరుకువాడ రంగనాథ రాజు ఆధ్వర్యం లో బుధవారం వైసీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ అనుబంధ కమిటీల నాయకులకు ఐడెంటి కార్డులను రంగనాథరాజు అందచేశారు. ఈ సందర్భంగా రంగనాథ రాజు మాట్లాడుతూ 2011 నుంచి ఎన్నో ఆటుపొట్లకి ఎదురొడ్డి నిలబడిన పార్టీ వైసీపీ అని వెల్లడించారు. వైసీపీ ని గ్రామ స్థాయి నుంచి పూర్తి స్థాయిలో బలోపేతం చెయ్యటానికి నాయకులు, కార్యకర్తలు కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆచంట నియోజక వర్గ పరిశీలకులు మేడపాటి షర్మిల రెడ్డి, నరసాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరి ఉమాబాల యువనాయకులు చెరుకువాడ నరేష్ రాజు జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, కర్రి సుభాషిణి, ఎంపీపీ వాసు రెడ్డి, పుత్తినీడి వెంకటేశ్వర్లు, సబ్బితి సుమంగలి, మండల కన్వీనర్ లు గూడూరు దేవేంద్రుడు, జె శ్రీరాములు, బాబిరెడ్డి,, మాజీ సర్పంచ్ లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ ఎన్ఆర్ఐ అధ్యక్షులు డాక్టర్ గురురాజరావును కలిసిన కర్నూలు జిల్లా టిడిపి మాజీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి మరియు కౌతాళం టిడిపి నాయకులు



**కౌతాళం సెప్టెంబర్ 09 ప్రజాజ్యోతి** బుధువారం రోజున మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ ఎన్ఆర్ఐ అధ్యక్షులు గౌరవ డాక్టర్ గురురాజా రావుని కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.మంత్రాలయం నియోజకవర్గంలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలు, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిని డా. గురురాజా రావుకి పూర్తిగా వివరించి,రాబోయే రోజుల్లో పార్టీని తిరుగులేని శక్తిగా నిలపడంపై వ్యూహరచన చేశారు.ఈ కార్యక్రమంలో ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్,చెన్న బసప్ప,కొట్రేష్ గౌడ్,రమేష్ గౌడ్,కురుగోడు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్...జగన్ నిరంకుశత్వానికి నిదర్శనం

**45 ఏళ్ల నిజాయతీపై కక్ష సాధింపు చర్యలు**
**తెలుగు జాతి చరిత్రలో ఆ రోజు 'చీకటి దినం'**
**ఎటపాకలో కొవ్వొత్తులతో తెలుగు యువత వినూత్న నిరసన**
**తెలుగు యువత జిల్లా నాయకుడు పాటి సంపత్ కుమార్ ధ్వజం**

**ఎటపాక, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** గత వైసిపి ప్రభుత్వ హయాంలో అక్రమ కేసులతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని నిర్బంధించడం నాటి సీఎం జగన్మోహన్ రెడ్డి సైకో పాలనకు, నిరంకుశత్వానికి పరాకాష్ట అని టీడీపీ తెలుగు యువత జిల్లా నాయకులు పాటి సంపత్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పోలవరం జిల్లా ఎటపాక మండల కేంద్రంలోని పాటి సంపత్ కుమార్ నివాసంలో టీడీపీ యూనిట్ సమావేశం నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పాటి సంపత్ కుమార్ మాట్లాడుతూ.. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నడూ మచ్చలేని నిలువెత్తు నిజాయతీకి నిదర్శనంగా నిలిచిన అగ్రనేత చంద్రబాబుపై స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో తప్పుడు కేసులు బనాయించారని మండిపడ్డారు. రాజకీయ కక్షసాధింపుతో అర్ధరాత్రి వేళ అన్యాయంగా అరెస్టు చేసిన ఆ రోజు తెలుగు జాతి చరిత్రలోనే ఒక 'చీకటి దినం'గా మిగిలిపోతుందని పేర్కొన్నారు. ప్రజలు ఆ అప్రజాస్వామిక పాలనకు చరమగీతం పాడి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఐటీడీపీ మండల అధ్యక్షుడు బాచినేని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు బాబు, యూనిట్ ఇన్‌ఛార్జ్ పాలడుగు నవీన్, తెలుగు యువత మండల అధ్యక్షుడు బానోత్ అశోక్, తెలుగు రైతు అధ్యక్షుడు చేకూరి వెంకట రమేష్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ విజ్జగిరి రవితేజ, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి గుమ్మడి నరసింహారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సరిహద్దు వెంకన్న, నలజాల శ్రీకాంత్, బూత్ కన్వీనర్లు లక్కమల్ల వెంకటేశ్వర్లు, పుట్టి వాసు, కో-కన్వీనర్ వరపర్ల సత్తిబాబు, బూత్ ఇన్‌ఛార్జ్ పాటి దామోదర్ రావు, మాజీ సర్పంచ్‌లు పలక వెంకటేశ్వర్లు, చిక్కాల సత్యనారాయణ, నాయకులు వరపర్ల మహేష్, సురేష్, గుమ్మడి సాయికిరణ్, దేగల వెంకటేశ్వర్లు, సుధాకర్, రాంబాబు, కట్ట ఓంకార్, యేసుపాక వెంకట్, అజ్మీర హరీష్, వీరన్న, కోటయ్య, వాసు, గుగులోత్ మోహన్, ఇస్లావత్ వీరన్న, సగ్గుర్తి ప్రసాద్, రెడ్డిబోయిన సాయిబాబు, బర్ల రవి, చింతకాయల మోహన్, పేరాల వెంకటేశ్వర్లు, అనిల్, సాయిలీ బాబు, ఎర్రగోర్ల రామకృష్ణ, వంశీ, గోసుల నరసింహారావు, నానుపల్లి రాజు, నరేంద్ర, మణికంఠ, పుట్టి అప్పారావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్అండ్‌బీ కార్యాలయ ప్రాంగణం ఆక్రమించి పోలవరం పరిహారం పొందారంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు

**రూ.5,43,306 నష్టపరిహారం ఎలా మంజూరైంది...? రికవరీ చేస్తారా...? లేదా...?**
**ప్రభుత్వ స్థలంలో నిర్మించిన భవనానికి పరిహారం ఇచ్చిన తీరుపై తీవ్ర ప్రశ్నలు**
**విచారణకు ఆదేశాలా...? ఐటీడీఏ పీవోకు బాధ్యతల అప్పగింతా...?**

**కూనవరం, సెప్టెంబర్ 9: ప్రజా జ్యోతి** ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన భవనానికి పోలవరం ప్రాజెక్టు నష్టపరిహారం ఎలా మంజూరైంది...? ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో ఏళ్ల తరబడి నిర్మాణం చేపట్టి నివాసం ఉంటూ, అదే నిర్మాణానికి ఇంటి పన్ను చెల్లింపుల ఆధారంగా రూ.5,43,306 పరిహారం పొందారా...? ఒకవేళ నష్టపరిహారం మంజూరై ఉంటే అందుకు బాధ్యులు ఎవరు...? అక్రమంగా పొందినట్లు తేలితే ఆ మొత్తాన్ని ప్రభుత్వం రికవరీ చేస్తుందా...? లేక వ్యవహారం విచారణలకే పరిమితం అవుతుందా...? అనే ప్రశ్నలు ప్రస్తుతం కూనవరం మండలంలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కూనవరం మండలం టేకులబోరు గ్రామానికి చెందిన నెల్లూరి రమేష్ అనే వ్యక్తి విశాలాంధ్ర పత్రిక విలేఖరిగా కొనసాగుతున్నారని, ఆయన మండల పరిధిలోని ఆర్అండ్‌బీ కార్యాలయ ప్రాంగణాన్ని ఆక్రమించుకుని అక్కడ నిర్మాణం చేపట్టి కొన్నేళ్లుగా నివాసం ఉంటున్నారని కొక్కెరపాటి రవీంద్ర ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు రవీంద్ర తెలిపారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న నిర్మాణానికి పోలవరం ప్రాజెక్టు నష్టపరిహారం కింద రూ.5,43,306 మంజూరైనట్లు పేర్కొంటూ, ఆ పరిహారం ఏ నిబంధనల ప్రకారం, ఏ ప్రాతిపదికన మంజూరైందనే అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు ఫిర్యాదు... విచారణకు ఆదేశాలా...?ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు ఫిర్యాదుదారు కొక్కెరపాటి రవీంద్ర తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన భవనం, ప్రహరీ గోడలపై విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ వ్యవహారంపై విచారణను చింతూరు ఐటీడీఏ పీవోకు అప్పగించినట్లు రవీంద్ర పేర్కొన్నారు. విచారణ పూర్తయి వాస్తవాలు వెలుగులోకి వస్తే... అసలు ప్రభుత్వ స్థలం ఎవరి ఆధీనంలో ఉంది...? అక్కడ భవన నిర్మాణానికి అధికారిక అనుమతులు ఉన్నాయా...? ప్రభుత్వ స్థలంలో ఉన్న నిర్మాణానికి ఇంటి పన్ను ఎలా విధించారు...? పోలవరం నష్టపరిహారం ఏ ప్రాతిపదికన మంజూరైంది...? పరిహారం మంజూరు సమయంలో అధికారులు స్థలాన్ని పరిశీలించారా...? అనే కీలక ప్రశ్నలకు సమాధానాలు లభించే అవకాశం ఉంది. "విలేఖరి" ముసుగులో ఏది చేసినా న్యాయమేనా...? పత్రికా రంగంలో పనిచేస్తున్న వ్యక్తిపై ప్రభుత్వ స్థల ఆక్రమణ ఆరోపణలు రావడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. విలేఖరి అనే గుర్తింపు చట్ట నిబంధనలకు అతీతంగా ఉండేందుకు అనుమతిస్తుందా...? ప్రభుత్వ స్థలాల విషయంలో సాధారణ ప్రజలకు వర్తించే నిబంధనలు పత్రికా ప్రతినిధులకు వర్తించవా...? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.



ప్రజా సమస్యలపై ప్రశ్నించాల్సిన పత్రికా రంగానికి చెందిన వ్యక్తిపైనే ప్రభుత్వ స్థల ఆక్రమణ ఆరోపణలు రావడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. మరోవైపు కమ్యూనిస్టు భావజాలానికి చెందిన పత్రికలో పనిచేస్తూ ప్రభుత్వ స్థల ఆక్రమణ ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై సంబంధిత పత్రిక యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో కూడా చూడాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారుల వైఖరిపై అనుమానాలు... ఒకవైపు ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణం... మరోవైపు ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు వస్తున్న స్థలం... అదే నిర్మాణానికి పోలవరం ప్రాజెక్టు పరిహారం మంజూరైందనే ఆరోపణలు... దీంతో సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల పాత్రపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



ఫిర్యాదు

కొక్కెరపాటి రవీంద్ర
(6305778496)

ప్రభుత్వ స్థలం ఆక్రమణ నిజమే అయితే ఇన్నేళ్లుగా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు...? నిర్మాణానికి ఇంటి పన్ను ఎలా విధించారు...? పోలవరం నష్టపరిహారం మంజూరు సమయంలో స్థల యాజమాన్యాన్ని పరిశీలించారా...? పరిశీలించి ఉంటే అది ప్రభుత్వ స్థలమనే విషయం ఎందుకు గుర్తించలేకపోయారు...? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది. రూ.5.43 లక్షలపై రికవరీ ఉంటుందా...? విచారణలో నిబంధనలకు విరుద్ధంగా నష్టపరిహారం మంజూరైనట్లు తేలితే ప్రభుత్వం రూ.5,43,306 మొత్తాన్ని రికవరీ చేస్తుందా...? అక్రమాలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటుందా...? లేక ఈ వ్యవహారం కూడా విచారణలకే పరిమితం అవుతుందా...? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రభుత్వ స్థలం... ఆక్రమణ ఆరోపణలు... పోలవరం పరిహారం... రూ.5.43 లక్షల చెల్లింపు... ఇప్పుడు కలెక్టర్‌కు ఫిర్యాదు... ఈ వ్యవహారంపై జరుగనున్న విచారణలో ఎలాంటి వాస్తవాలు వెలుగులోకి వస్తాయోనన్న ఆసక్తి కూనవరం మండల ప్రజల్లో నెలకొంది.

# బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి ఆధ్వర్యంలో "నిజం గెలిచింది" కార్యక్రమం

**--53 కొవ్వొత్తులు వెలిగించి సీఎం చంద్రబాబుకి సంఘీభావం**
**--ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో కార్యక్రమం**

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో ఉంచిన ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఏలేశ్వరం పట్టణంలో 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ టీడీపీ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు 53 కొవ్వొత్తులు వెలిగించి చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయ కక్షతో చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపినా ఆయన ఏమాత్రం వెనక్కి తగ్గకుండా న్యాయపోరాటం కొనసాగించినట్లు పేర్కొన్నారు. చివరకు న్యాయం గెలిచి చంద్రబాబు నిర్దోషిగా బయటకు వచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అరెస్టు సమయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదన్నారు. చంద్రబాబుకు ప్రజల నుంచి లభించిన మద్దతు,గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో మరోసారి స్పష్టమైందన్నారు. వైసీపీని కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం చేయడం ద్వారా ప్రజలు తమ నిర్ణయాన్ని స్పష్టంగా వెల్లడించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి




వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ పాలన కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు,కరోతు గాంధీ,నీలి త్రిమూర్తులు,రుచి రమేష్ ఎండగుడి నాగబాబు,కోనాల వెంకటరమణ,పెంద్ర శ్రీను, రాయుడు చిన్న,సామంతుల గోపి,పతివాడ అఖిలేష్ తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపట్లను వృద్ధిరేటులో ముందంజలో నిలపాలి

**అధికారులకు జీడీడీపీపై అవగాహన అవసరం కలెక్టర్ వినోద్‌కుమార్**




**బాపట్ల సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఆర్థిక ప్రగతిని అంచనా వేయడంలో ఖచ్చితమైన గణాంకాలు కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ అన్నారు. జిల్లాలో ఉత్పత్తి, ఆదాయం, పెట్టుబడులు, వినియోగం తదితర అంశాల ఆధారంగా వృద్ధిరేటును శాస్త్రీయంగా గుర్తించే సామర్థ్యాన్ని అధికారులు పెంపొందించుకోవాలని సూచించారు. స్వర్ణాంధ్ర,సమృద్ధి భవిష్యత్తు లక్ష్యాల్లో భాగంగా జీడీడీపీ, కేపీఐ అంశాలపై పెహలే ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన దిశగా ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. జిల్లాలో అభివృద్ధి వేగాన్ని పెంచేందుకు గ్రోత్ ఇంజన్స్, క్లస్టర్ అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బాపట్ల జిల్లా కనీసం 15 శాతం వృద్ధిరేటు సాధించే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. మారుతున్న పరిపాలనా విధానాలు, అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా అధికారుల పనితీరులోనూ మార్పు రావాలన్నారు. జీడీడీపీపై పూర్తిస్థాయి అవగాహన కలిగి, క్షేత్రస్థాయిలో ఉత్పత్తి, ఆదాయం, వృద్ధిరేటును సమర్థవంతంగా గుర్తించాలని సూచించారు. అధికారులు ఆర్థిక అంశాలపై నైపుణ్యం సాధించినప్పుడే జిల్లా అభివృద్ధి స్థాయిని వాస్తవికంగా అంచనా వేయగలరన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ కృష్ణారెడ్డి శిక్షణలో భాగంగా స్థూల దేశీయోత్పత్తి గణన విధానాలను వివరించారు. నిర్దిష్ట కాలంలో ఉత్పత్తి అయిన వస్తువులు, సేవల తుది మార్కెట్ విలువ ఆధారంగా జీడీడీపీని అంచనా వేస్తారని తెలిపారు. ఉత్పత్తి, పెట్టుబడులు, వినియోగం, ఎగుమతులు, దిగుమతులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆర్థిక కార్యకలాపాల స్థాయిని గుర్తించవచ్చన్నారు. ప్రభుత్వ సేవలు, వ్యయాలు, ఆదాయాలు, పన్ను రాయితీల ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడే వాస్తవిక ఆర్థిక చిత్రాన్ని రూపొందించగలమని వివరించారు. కార్యక్రమంలో సీపీఓ షాలేమురాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వజ్రకూటంలో కీర్తి సుభాష్ ఆధ్వర్యంలో 'నిజం గెలిచింది' కార్యక్రమం

**--చంద్రబాబు 53 రోజుల జైలు జీవితం..**
**నిజం గెలిచిందంటూ కొవ్వొత్తులు వెలిగించిన టీడీపీ శ్రేణులు**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం మండలం వజ్రకూటం గ్రామంలో 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అక్రమ కేసులో అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో ఉంచిన ఘటనను గుర్తు చేసుకుంటూ టీడీపీ నాయకులు,కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కీర్తి వెంకట సుభాష్ మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపుతో చంద్రబాబుపై కేసులు పెట్టి వేధించినా ఆయన న్యాయపోరాటం ద్వారా నిజాన్ని నిరూపించుకున్నారని పేర్కొన్నారు. ప్రజల అండతో చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా చంద్రబాబు పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో వైసీపీని ప్రజలు 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం చేసి తమ తీర్పును స్పష్టంగా వెల్లడించారని తెలిపారు. చంద్రబాబు అరెస్టు సమయంలో ఆయనకు అండగా నిలిచిన టీడీపీ శ్రేణుల పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ కొవ్వొత్తులు వెలిగించామని, చీకటిపై వెలుగు, అసత్యంపై నిజం,అన్యాయంపై న్యాయం సాధించిన విజయానికి ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కీర్తి వెంకట సుభాష్ పేర్కొన్నారు.

## కంబదూరులో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**'నిజం గెలిచింది' కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు**




**కంబదూరు సెప్టెంబర్: 9(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు:** 'నిజం గెలిచింది' కార్యక్రమంలో భాగంగా బుధవారం కంబదూ రు మండల కేంద్రంలో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులు చేతబట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ కార్యాలయం నుంచి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా టీడీపీ మాజీ జెడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసినా చివరకు నిజమే గెలిచిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, ఆవుల తిప్పేస్వామి, మండల కన్వీనర్ శివన్న, తలారి ఎర్రి స్వామి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డోన్ అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ భరోసా

నియోజకవర్గ సమస్యలపై విస్తృతంగా చర్చ

ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ప్రతిపాదనలకు సానుకూల స్పందన

ప్రభుత్వ స్థాయిలో త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ



**నంద్యాల జిల్లా బ్యూరో వి.మద్దిలేటిస్వామి సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)** డోన్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి చర్చించారు. ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసంలో జరిగిన ఈ భేటీ మర్యాదపూర్వకంగా సాగినప్పటికీ, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు సంబంధించిన పలు ముఖ్య సమస్యలపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. డోన్ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, విద్యారంగ అభివృద్ధి, వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలను ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ఇప్పటికే గుర్తించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరాన్ని వివరించినట్లు తెలిసింది.

**అంశాలన్నింటినీ శ్రద్ధగా విన్న మంత్రి**

ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ప్రస్తావించిన అంశాలను మంత్రి నారా లోకేష్ శ్రద్ధగా విన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి, ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నట్లు సమాచారం. ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకునేందుకు పూర్తి సహకారం అందిస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. డోన్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేసినట్లు తెలిసింది.

**అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా...**

డోన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పనిచేస్తున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంలోని కీలక మంత్రులతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గానికి అవసరమైన నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను తీసుకురావడానికి ఎమ్మెల్యే కోట్ల ప్రయత్నాలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్‌తో జరిగిన తాజా భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

**విద్యారంగంపైనా ప్రత్యేక దృష్టి**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో భేటీ కావడంతో డోన్ నియోజకవర్గంలోని విద్యారంగానికి సంబంధించిన అంశాలు కూడా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరినట్లు సమాచారం. విద్యారంగ అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించవచ్చని, భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించినట్లు తెలిసింది.

**ప్రజా సమస్యల పరిష్కారానికి భరోసా**

నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేసినట్లు సమాచారం. ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను పరిశీలించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఆయన తెలిపారు. మంత్రి నారా లోకేష్ కూడా డోన్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ స్థాయిలో అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇవ్వడంతో నియోజకవర్గ అభివృద్ధిపై ఆశలు మరింత పెరిగాయి.

**అభివృద్ధి పనులకు వేగం పెరిగే అవకాశం**

ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి మంత్రి నారా లోకేష్‌ను కలిసి నియోజకవర్గ సమస్యలను వివరించడం ద్వారా డోన్ అభివృద్ధికి సంబంధించిన అంశాలు ప్రభుత్వ పెద్దల దృష్టికి వెళ్లాయి. రానున్న రోజుల్లో ఆయా సమస్యలపై శాఖల వారీగా సమీక్షలు, చర్యలు జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లి, డోన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు మంత్రి నారా లోకేష్ భరోసా ఇవ్వడం ఈ భేటీకి ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ఎచ్చెర్లలో లంక శ్యామలరావుకు ఘన స్వాగతం

- పైడిభీమవరం నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు భారీ బైక్ ర్యాలీ అధిక సంఖ్యలో తరలివచ్చిన నాలుగు మండలాల శ్రేణులు
- పసుపు మయంగా మారిన రహదారులు అభివృద్ధే ప్రధాన లక్ష్యమన్న నియోజకవర్గ ఇంచార్జి లంక శ్యాం







**ఎచ్చెర్ల ప్రజాజ్యోతి న్యూస్ :**తెలుగుదేశం పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఇంచార్జిగా నియమితులైన లంక శ్యామలరావు తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జిగా నియామకం చేపట్టిన అనంతరం భోగాపురం విమానాశ్రయం నుండి నియోజకవర్గానికి విచ్చేస్తున్న లంక శ్యామలరావుకు పైడిభీమవరం ముఖద్వారం వద్ద పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఎచ్చెర్ల వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీతో ఎచ్చెర్ల ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. రహదారులన్నీ పసుపు మయంతో కళకళలాడాయి. ఈ సందర్భంగా లంక శ్యామలరావు మాట్లాడుతూ ఎచ్చెర్ల నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, మెరుగైన రహదారులు, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్య, వైద్య సదుపాయాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.ఎచ్చెర్ల నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. పరిశ్రమల అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారిసమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని లంక శ్యామలరావు స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టే విధంగా కృషి చేస్తానన్నారు.భారీ బైక్ ర్యాలీలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన నియోజకవర్గ ఇంచార్జికి తమ మద్దతు తెలిపారు. అనంతరం ఎచ్చెర్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌదరి బాబ్జీ ,ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు తనయుడు నడుకుదుటి తేజ శ్రీకాకుళం జిల్లా ఉమ్మడి సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు రణస్థలం మండల పార్టీ ఉపాధ్యక్షులు కలిశెట్టి సూర్యనారాయణ ,బెందు మల్లేశ్ అన్నెపు భవనేశ్వర రావు, వి రామకృష్ణ బలబొమ్మ వెంకటేశ్వర రావు బుజ్జి కుర్మారావు జగన్నాథం నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఉపాధి పని కోరిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

ఎంపీడీఓ జవహర్ బాబు



దువ్వూరు, సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి ) దువ్వూరు మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో విబిజి రామ్ జి సిబ్బంది తో బుధవారం ఎంపిడిఓ జవహర్ బాబు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రామికుల సమీకరణ చేయాలని, అర్హులైన వారికి పండ్ల తోటల పెంపకానికి సంబంధించిన దరఖాస్తు చేసుకోవాలని, ఎల్నినో ప్రభావం తో వర్షాభావ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ అడిగిన వారందరికీ పని కల్పించాలని తెలిపారు. అదేవిధంగా కొలతల ప్రకారం పని చేయడం ద్వారా ?312/- కూలీ పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మి నారాయణ మరియు టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట అదుపులో నిందితుడు బోలిరో వాహనం





**సిద్దిపేట :** 09-09-2026 రోజున రామంచ గ్రామం నుండి కోహెడ మీదుగా సిద్దిపేట కు బోలెరో వాహనంలో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా కోహెడ గ్రామ శివారులో కోహెడ మండలం పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి అక్రమాలకు అడ్డుకట్ట నంబర్ టీ జీ 02 ం 4931ఒక బోలెరో వాహనాన్ని పట్టుకొనీ కోహెడ పోలీస్ స్టేషన్‌కు తరలించినా సబ్ ఇన్స్పెక్టర్ అభిలాష్ నిందితుని పై కేసు నమోదు చేయడం జరిగింది, బోలెరో వాహనం టీ జీ 02- -4931, జెట్టి అజయ్ కుమార్ వయసు 28 , గ్రామం నవాబుపేట చిగురుమామిడి మండల చెంద8నా వ్యక్తి గా గుర్తించారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మరియు జైలు శిక్ష కూడా తప్పదని ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్పి అభిలాష్ తెలిపారు

## ప్రమాదకరంగా విద్యుత్ సరఫరా



**సిద్దిపేట : హుస్నాబాద్** ప్రమాదకరంగా విద్యుత్ సరఫరా వైర్లు వేలాడుతున్న రైతుకు ప్రమాదకరంగా దుక్కి దున్నేందుకు అడ్డుగా ఉన్న వైర్లను రైతు కట్టలతో ఎత్తిపట్టుకుని దున్నతున్నవైనం పట్టించుకొని విద్యుత్ శాఖ ప్రమాదం జరిగితే తప్ప నిద్రలేవని అధికారగణం రైతే రాజు అంటున్న ప్రభుత్వం కానీ రైతుకు ప్రమాదకరంగా భద్రతలేని వైనం వర్షం పడితే దుక్కిదున్నని పరిస్థితి దున్నలనిప్రయత్నం చేస్తే ప్రమాదం పరుగులు పెడుతుంది ఇప్పటికైన అధికారులు నిద్రమత్తు వదలని రైతుకొరుతున్నారు

## రౌడీషీటర్లకు డీఎస్పీ కౌన్సిలింగ్ అతి చేస్తే తాట తీస్తాం

డీఎస్పీ శివరాం రెడ్డి హెచ్చరిక



**నల్లగొండ :** నల్గొండ నల్గొండ జిల్లాలో శాంతిభద్రతలు సామరస్యంగా ఉన్నాయని, రౌడీషీటర్లు తమకు రాజకీయ నాయకుల బలం ఉందని అతి చేస్తే ఉపేక్షించేది లేదని, తాటతీస్తామని డీఎస్పీ శివరాం రెడ్డి హెచ్చరించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్క రౌడీషీటర్ పై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని, సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో పీడీ యాక్ట్ తో పాటు జైలు శిక్ష కఠినంగా అమలు చేస్తామని హెచ్చరించారు. పట్టణంలోని 80 నుంచి 100 మంది రౌడీషీటర్లకు డీఎస్పీ కార్యాలయంలో కౌన్సిలింగ్ మరియు బైండోవర్ చేశారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడేది లేదని జిల్లా ఎస్పీ కఠిన హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సీఐ ఆదిరెడ్డి, టూ టౌన్ ఎస్ఐ సైదాబాబు, రూరల్ ఎస్ఐ శివతేజ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హవాలా ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలి,

మక్తబాయి చందుకుమార్.



**జహీరాబాద్:** బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత ప్రజా హక్కుల సంరక్షకుడు ప్రజాస్వామ్యవాది అపార జ్ఞాన సంపన్నుడు మేధావి సంఘసంస్కర్త అయినటువంటి మహానేత మీద కల్పిత నాయకుడు అనే పుస్తకం రాస్తూ అంబేద్కర్ ని అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నటువంటి హవాలా ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలని సంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్ట్ మక్తబాయి చందుకుమార్ డిమాండ్ చేశారు. ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలో ప్రధానమంత్రి రాష్ట్రపతి మొదలుకొని సామాన్య ప్రజానీకం వరకు అందరి నీరాజనాలు అందుకుంటున్నటువంటి వ్యక్తి అంబేద్కర్ అలాంటి వ్యక్తి పైన బురద జల్లడానికి అంబేద్కర్ ఒక కల్పిత నాయకుడు అని అంబేద్కర్ పైన పుస్తకం రాస్తున్నాడు. భారత రాజ్యాంగం రాయడ కల్పితమా అని ప్రశ్నించారు.ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి భారత రాజ్యాంగాన్ని హక్కులను ఇవ్వడం కల్పితమా ఈరోజు ఇలాంటి దుష్టశక్తులు మాట్లాడడానికి మాట్లాడే స్వేచ్ఛ అంబేద్కర్ ఇవ్వడం కల్పితమా ప్రభుత్వాలు తెలుసుకొని హమారా ప్రసాద్ మీద కేసు పెట్టి కఠినంగా శిక్షించి జైలుకు పంపాల్సినటువంటి అవసరం ఉంది ఇలాంటి మూర్ఖులు సమాజానికి చీడపురుగుల్లాగా ఉన్మాదులు మాదిరిగా సమాజంలో తిరిగితే మరింత మంది ఉన్మాదులు తయారు అయ్యే అవకాశం ఉంటుంది కనుక ఇలాంటి వారిని జైల్లో పెట్టి శిక్షించవలసింది సంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్ట్ మక్తబాయి చందుకుమార్, కౌడి నర్సిములు పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,